ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వార్తలు

గురువారం 14 నవంబరు 2024 | 5





నేత్రపర్వంగా..

» ఘనంగా స్వామి వారి తెప్పోత్సవం

7

సత్యదేవుడి నౌకావిహారం

చుట్టూ ఎత్తైన కొండలు.. మధ్యలో పంపా సరోవరం.. నీటి అలలపై.. వేలమంది భక్తుల నడుమ వీక్షిస్తుండగా హంస వాహనం మీద సత్యదేవుడు, దేవేరి అనంతలక్ష్మి అమ్మవార్లతో తెప్పోత్సవం.. బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా సాగింది. పంపాలో ముమ్మారు విహరించగా ప్రకృతి పరవశించి పులకించింది. రంగు రంగుల విద్యుద్దీప అలంకరణలు, కళ్లు మిరుమిట్లు గొలిపే బాణాసంచాకాల్పుల నడుమ ఆహ్లాదభరిత వాతావారణంలో జరిగిన ఈ కమనీయ వేడుక అత్యంత వైభవంగా జరిగింది.

అంగరంగ వైభవంగా..

లక్ష్మీనరసింహుడి తెప్పోత్సవం



కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి తెప్పోత్సవం



అన్నవరం పంపా నదిలో హంసవాహనంపై విహరిస్తున్న సత్యదేవుడు, అనంతలక్ష్మి అమ్మవార్లు



పంపా తీరంలో బాణాసంచా వెలుగులు



రుద్రాక్ష మండపంలో స్వామి, అమ్మవార్లు



పూజలను తిలకిస్తున్న ఈవో రామచంద్రమోహన్, చైర్మన్ రోహిత్

భళా.. బాల

వారంతా బాలలు.. చిరుప్రాయంలో ఏదో సరదాగా ఆటాపాటా.. అని గడిపేయడం కాకుండా, మాలో అసమాన ప్రతిభ ఉందని.. మేమంటే మేమే అని నిరూపిస్తూ.. వివిధ క్రీడా పోటీల్లో రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిల్లో ప్రతిభ కనబరుస్తున్నారు. బంగారు పతకాలు సైతం సాధిస్తూ.. 'భళా.. బాల' అనిపించుకుంటున్నారు. ఇలా ప్రత్యేకతకు నిదర్శనంగా నిలుస్తున్న చిన్నారుల గురించి నవంబరు 14న బాలల దినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా..

6వ పేజీలో..

బోట్స్‌మెన్ ర్యాంపుల మూసివేత

ఆంధ్రజ్యోతి వార్తకు స్పందన

పి.గన్నవరం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పి.గన్నవరం మండలంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బోట్స్‌మెన్ ర్యాంపులు మూతపడ్డాయి. ఉన్నతాధికారులు ఆదేశాలతో రెవెన్యూ యంత్రాంగం ర్యాంపులను అడ్డుకుంది. ఆంధ్రజ్యోతిలో బుధవారం వెలువడిన ర్యాంపుల కోసం రగడ వార్తకు స్పందించిన అధికారులు బోట్స్‌మెన్ ర్యాంపులను అడ్డుకున్నారు. ఉదయం 9 గంటల సమయంలో తహశీల్దార్ పి.శ్రీపల్లవి గ్రామ రెవెన్యూ సిబ్బందిని ర్యాంపులోకి పంపించారు. నిర్వాహకులు అధికారుల మాట బేఖాతరు చేయడంతో ఆగ్రహించిన సిబ్బంది ర్యాంపులో ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్లను సైతం అన్‌లోడ్ చేయించారు. ఇక ర్యాంపులోకి ట్రాక్టర్లు ప్రవేశిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీపల్లవి మాట్లాడుతూ బోట్స్‌మెన్ ర్యాంపులకు అనుమతులు లేవని నదీ తీరాల్లో ఉన్న ఇసుక మేటలను యంత్రాలను ఉపయోగించకుండా తెచ్చుకోవచ్చునని స్పష్టం చేశారు. కాగా ఉదయం మాత్రం నిబంధనలు పక్కన పెట్టి అక్విడెక్టుకు అతి సమీపంలోనే యథేచ్ఛగా బోట్లు సాయంతో ఇసుక తవ్వకాలు జరిపారు. రెవెన్యూ, హెడ్‌వర్క్స్ అధికారులు మాటలు సైతం లెక్కచేయకుండా తవ్వకాలు జరపడంపై సర్వాత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

వరి కోతలు ముమ్మరం



మాట్లాడుతున్న బోసుబాబు

ఆలమూరు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): జిల్లాలో సార్వా వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయని, డిసెంబరు నెలాఖరునాటికి కోత పూర్తి కావచ్చునని అంచనా వేస్తున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి ఓలేటి బోసుబాబు తెలిపారు. ఆలమూరు మండలం సంధిపూడిలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమం ఆలమూరు ఏడీఏ కె.నాగేశ్వరరావు, ఏవో లక్ష్మీలావణ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బోసుబాబు రైతులతో మాట్లాడారు. జిల్లాలో సార్వాసాగులో లక్షా 57 వేల ఎకరాలలో సాగు జరగగా ఇప్పటి వరకు 15,600 ఎకరాలలో వరికోత పూర్తి అయిందన్నారు. వచ్చే నెలాఖరుకు పూర్తి కావచ్చునని అంచనా వేస్తున్నట్లు వివరించారు. జిల్లాలో ఎకరానికి దిగుబడులు 33 నుంచి 37 బస్తాల వరకు సాధిస్తున్నట్లు చెప్పారు. 271 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని అయితే ఈ ఏడాది బయట మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండటంతో రైతులు నేరుగా మిల్లర్లకు అమ్మకం చేస్తున్నారని చెప్పారు. నేరుగా అమ్మకాలు చేసుకున్న రైతులు సంబంధిత ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సమాచారం అందించాలని కోరారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వచ్చే దాళ్వా సాగులో రైతులు చేపట్టాల్సిన చర్యలను వివరించారు. సంధిపూడి, పినపళ్ల గ్రామాలలో రైతులు ఆరబెడుతున్న ధాన్యం రాశులను ఆయన పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనైనా బయట మార్కెట్‌లో అయినా అమ్మకాలు చేసుకోవచ్చునని సూచించారు. రైతులకు వ్యవసాయధికారులు అందుబాటులో ఉంటారని చెప్పారు. అన్నదాతల సందేహాలను నివృత్తి చేస్తారని తెలిపారు. రైతులు అధికారుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు ఏడీఏ కె.నాగేశ్వరరావు, ఏవో లక్ష్మీలావణ్య, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.





పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

అత్రేయపురం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి పుణ్యక్షేత్రం భక్తజన గోవింద నామస్మరణతో మారుమోగింది. కార్తీక బుధవారం క్షీరాబ్ది ద్వాదశి పర్వదినం సందర్భంగా స్వామివారి ఆలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్లను మేళ తాళ మంగళ వాయిద్యాలతో గౌతమి గోదావరి వద్దకు ఊరేగింపుగా తీసుకుని వెళ్లారు. అనంతరం స్వామి వారి పుష్కరఘాట్ వద్ద అర్చక బృందం విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, నీరాజన మంత్ర పుష్పం, వేదస్వస్తి తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేకంగా అలంకరించిన హంస వాహనంలో అధిష్ఠించారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ గోదావరి నదిలో స్వామి వారు హంస వాహనంలో విహరించారు. అశేష భక్తజనం స్వామివారి తెప్పోత్సవాన్ని తిలకించి తరించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మిరుగొట్లు గొలిపే బాణ సంచాకాల్పులు, విద్యుత్ వెలుగులు, భక్తజన గోవిందనామస్మరణల నడుమ క్షీరాబ్ది ద్వాదశి వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయ ఉపకమిషనరు నల్లం సూర్యచక్రధరరావు స్వామివారి తెప్పోత్సవంలో పాల్గొన్నారు.

నయనానందకరంగా..

క్షీరాబ్ది ద్వాదశిని పురస్కరించుకుని వాడపల్లిలో హంస వాహనంపై స్వామివారి విహారం



అంతర్వేదిలో గరుడ పుష్పక వాహనంపై..

అంతర్వేది, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): క్షీరాబ్ది ద్వాదశి వేడుకల్లో భాగంగా బుధవారం రాత్రి వశిష్ఠ గోదావరిలో శ్రీలక్ష్మీనరసింహస్వామి వారికి అత్యంత వైభవంగా తెప్పోత్సవం జరిగింది. తొలుత అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయం నుంచి స్వామి-అమ్మవార్లకు గరుడ పుష్పక వాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం అంతర్వేది పల్లిపాలెం ద్వాదశి మండపం వద్ద నుంచి గోదావరిలో ప్రత్యేకంగా అలంకరించిన హంస వాహనంపై స్వామి వారి తెప్పోత్సవం వైభవంగా జరిగింది. కేరళవారి మృదంగం, బాణసంచా కాల్పుల నడుమ అంతర్వేది పల్లవపాలెం నుంచి గొంది వరకు, మరలా గొంది నుంచి అంతర్వేది వరకు గోదావరిలో జరిగిన ఈ తెప్పోత్సవాన్ని చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం శ్రీక్షీరాబ్ది ద్వాదశి మండపంలో స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. పల్లిపాలెం అగ్నికుల క్షత్రియుల సంఘం వారిచే శ్రీలక్ష్మీ నరసింహస్వామివారి క్షీరాబ్ది ద్వాదశి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. అర్చకులు ప్రత్యేక పూజలు, మంత్రోచ్ఛరణల నడుమ తెప్పోత్సవం అనంతరం స్వామివారు ఆలయానికి చేరుకున్నారు. స్థానిక ఎస్‌ఐ కె.దుర్గాశ్రీనివాస్ ఆధ్వర్యంలో భద్రతా చర్యలు చేపట్టి తెప్పోత్సవానికి హాజరైన భక్తులకు సేవలందించారు.



జనార్దనస్వామి తెప్పోత్సవం

మండపేట, నవంబరు,13(ఆంధ్రజ్యోతి) మండపేట పట్టణం రథం గుడి సెంటరులో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత జనార్దన స్వామి వారి తెప్పోత్సవం వైభవంగా జరిగింది. బూరుగుంట చెరువులో ఉత్సవాన్ని నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు ముందుగా రథం గుడి సెంటరు నుంచి జనార్దనస్వామి వారిని ఊరేగింపుగా భక్తజనంతో బూరుగుంట చెరువు వద్దకు తీసుకువచ్చారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెప్పపై స్వామివారి ఉత్సవ మూర్తులను ఊరేగించారు. ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ఉత్సవాన్ని ప్రారంభించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అవుట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

మండలి చైర్మన్‌కు ఐవీ లేఖ

అమలాపురం టౌన్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో 191 గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న 1633 మంది అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలని శాసనమండలి చైర్మన్‌కు పట్టభద్రుల ఎమ్మెల్సీ యిళ్ల వెంకటేశ్వరరావు (ఐవీ) బుధవారం లేఖ అందజేశారు. డీఎస్సీ-2024లో 1143 పోస్టులు నోటిఫికేషన్‌లో చేర్చడం వల్ల తమ ఉద్యోగ భద్రత ఏమిటని వారంతా ఆందోళన చెందుతున్నారు. గత కొన్నేళ్లుగా వీరు రూ.14,800 నుంచి రూ.18వేలు వేతనానికి పనిచేస్తున్నారని, వీరందరినీ సీఆర్టీలుగా గుర్తించి రెగ్యులర్ చేయాలని, డీఎస్సీలో వెయిటేజీ ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని లేఖలో ఐవీ కోరారు.



లోకేశ్‌ను కలిసిన బుచ్చిబాబు

ఐ.పోలవరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం ఎమ్మెల్యే, అసెంబ్లీ విప్ దాట్ల బుచ్చిబాబు బుధవారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. తనకు విప్ పదవిపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆయనతో పాటు కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఉన్నారు.

జిల్లాలో 3209 మంది ఉపాధ్యాయ ఓటర్లు

కలెక్టర్ మహేష్‌కుమార్



రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్

అమలాపురం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు తమవంతు సహకారం అందించాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ కోరారు. జిల్లా వ్యాప్తంగా 3209 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని, వీరిలో పురుషులు 2125 మంది, మహిళలు 1084 మంది ఉన్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మండలానికి ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కలెక్టరేట్‌లో బుధవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ నెల 11న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ జారీ అయిందన్నారు. 18 వరకు నామినేషన్ స్వీకరిస్తారని, 19న వాటిని పరిశీలిస్తారన్నారు. 21వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు నిర్ణయించారు. డిసెంబరు 5వ తేదీ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటలకు వరకు పోలింగ్ నిర్వహిస్తారన్నారు. డిసెంబరు 9న ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతుందని, మొత్తం ఎన్నికల ప్రక్రియ 12తో ముగుస్తుందన్నారు. ఆలమూరు, మండపేట, కపిలేశ్వరపురం, రాయవరం, మండల పరిషత్ కార్యాలయాల్లోను, రాయవరం పాత తహశీల్దార్ కార్యాలయం, కె.గంగవరం ఎంపీడీవో కార్యాలయం, ఆత్రేయపురం మండల మహిళా సమాఖ్య కార్యాలయం, రావులపాలెం మండల పరిషత్, ఐ.పోలవరం గ్రామ పంచాయతీ కార్యాలయం, ముమ్మిడివరం మండల పరిషత్ , అయినవిల్లి తహశీల్దార్ కార్యాలయాల్లోను, కొత్తపేట గ్రామ సచివాలయం-4లోను, పి.గన్నవరం మండల పరిషత్, అంబాజీపేట జడ్పీ ఉన్నత పాఠశాల, అమలాపురం సర్వశిక్షాభియాన్ భవన్, మామిడికుదురు తహశీల్దార్ కార్యాలయం, రాజోలు మండల రిసోర్సు కేంద్రం, మలికిపురం ఏఎఫ్‌డీటీ జూనియర్ కళాశాల, సఖినేటిపల్లి ఎమ్మార్సీ అల్లవరం, ఉప్పలగుప్తం, కాట్రేనికోన మండల పరిషత్ కార్యాలయాల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వి.మదన మోహనరావు, దూరి రాజేష్ (బీజేపీ), అల్లాడ స్వామినాయుడు (టీడీపీ), వడ్డి నాగేశ్వరరావు (కాంగ్రెస్), భవానీ (బీఎస్పీ), సెక్షన్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ డిప్యూటీ తహసీల్దార్ శివరాజు పాల్గొన్నారు.

7650 మంది వసతిగృహ విద్యార్థులకు బీమా



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్

అమలాపురం టౌన్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులకు, అనాథలకు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించేందుకు ఐసీఐసీఐ లాంబార్డ్ హెల్త్ ఇన్సూరెన్స్‌తో ఒప్పందం కుదిరిందని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ తెలిపారు. కలెక్టరేట్‌లో బుధవారం బీసీ, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, వైద్య నిపుణులతో ఆరోగ్య బీమా అమలు విధి విధానాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో 55 ఎస్సీ, బీసీ సంక్షేమ వసతిగృహాలు, అనాథాశ్రమాల్లోని సుమారు 7650 మంది విద్యార్థులకు ఆరోగ్య బీమాతో ధీమా కల్పించడమే లక్ష్యంగా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ఐసీఐసీఐ లాంబార్డ్ హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థ ఇప్పటికే సంక్షేమ వసతి గృహాలను నెట్‌వర్క్ ఆసుపత్రులకు అనుసంధానం చేసిందన్నారు. అనారోగ్యానికి ఎవరైనా విద్యార్థులు గురైతే సమీప నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో చేరి రూ.లక్ష వరకు వైద్య సేవలను పొందవచ్చునన్నారు. భౌగోళిక పరిస్థితుల ఆధారంగా సీజన్ల వారీగా సంక్రమించే వ్యాధులను కూడా ఆ జాబితాల్లో చేర్చామన్నారు. సమావేశంలో జిల్లా మహిళా శిశుసంక్షేమ శాఖ అధికారి పి.జ్యోతిలక్ష్మీదేవి, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి టీఎస్ ప్రసాద్, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.దుర్గారావుదొర, జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయ అధికారి డాక్టర్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



బుడిబుడి అడుగుల బుజ్జాయిలు
బడిలోనే కాదు ఆటల గడిలో కూడా
చిచ్చర పిడుగులు అవుతున్నారు..

కొంతమంది అయితే
పలకాబలపం వయసు నుంచే
పతకాలపై కన్నేస్తున్నారు..

యోగాలో బాగా
రాణిస్తున్న వారూ ఉన్నారు..
వెయిట్ లిఫ్టింగ్‌లో 'కప్పుల' బరువులు
మోస్తున్న వారూ ఉన్నారు..

కొందరైతే చూడ్డానికి 'సాఫ్ట్'గా
కనిపిస్తారు కానీ
సాఫ్ట్‌బాల్ ఫీల్డ్‌లోకి దిగితే
షీల్డ్ గ్యారంటీ..

చిట్టిపొట్టి చిన్నారులు
చిన్నప్పటి నుంచే
సత్తా చాటుతున్నారు..

ఎత్తు తక్కువే కానీ
చెస్‌లో ఎత్తులకు
మాత్రం తక్కువ కాదని
అంటున్న మరికొందరు

బాక్సింగ్ రింగ్‌లో
కింగ్‌లున్నారు.
హార్ట్‌లను గెలిచే
ఆర్టిస్టులున్నారు..

ఈ తరం పిల్లలు
లిటిల్ విన్నర్స్..
పవర్ బూస్టర్స్
టాలెంట్‌లో మాస్టర్స్

» నేడు బాలల దినోత్సవం సందర్భంగా..



భళా..బాల

చదువుతో పాటు వివిధ రంగాల్లో రాణిస్తున్నారు నేటి తరం బాలలు..స్పోర్ట్స్, యోగా, ఆర్ట్ ఇలా వివిధ విభాగాల్లో తమ సత్తా చాటుతున్నారు..ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో కూడా అలాంటి చిచ్చర పిడుగులు ఎందరో ఉన్నారు. క్రీడల్లో అయితే జాతీయ స్థాయి వరకు ఎదుగుతున్నారు..పతకాలు సాధిస్తున్నారు.. అలాంటి లిటిల్ చాంప్స్ విశేషాలను నవంబరు 14న బాలల దినోత్సవం సందర్భంగా మీకు అందిస్తున్నాం..





చెస్‌లో సత్తాచాటుతున్న అనన్య

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం ఐఎల్‌టీడీ ప్రాంతానికి చెందిన 9ఏళ్ల చింతా అనన్య చదరంగం పోటీల్లో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తోంది. వరుస విజయాలు కైవసం చేసుకుంటూ అదరగొడుతోంది. తన ఏడో ఏటనే చెస్ అకాడమీలో శిక్షణలోకి ప్రవేశించిన ఈమె ఏడాది కాలంలోనే 40 టోర్నమెంట్లు ఆడింది. తన తండ్రి చింతా సత్యనారాయణ కూడా చదరంగం ప్లేయర్ కావడంతో అతడి స్ఫూర్తితో ఈ ఆటలోకి అడుగుపెట్టింది. దురదృష్టవశాత్తూ ఆమె తండ్రి రోడ్డు ప్రమాదంలో మరణించాడు. తండ్రి మరణం కుంగదీసినా ఆయన ఆశయాన్ని నిలబెట్టేందుకు తల్లి కళ్యాణి తన కుమార్తెను చందరంగంలో ప్రోత్సహిస్తున్నారు. రాష్ట్రస్థాయిలో 15 టోర్నమెంట్‌ల్లో పాల్గొన్న అనన్య ఐదు టోర్నమెంట్లలో విజేతగా నిలిచి రాజమహేంద్రవరం కీర్తిని ఇనుమడింపజేసింది. భవిష్యత్తులో ఈ చిన్నారిని ప్రోత్సహిస్తే జాతీయస్థాయిలో కూడా ఆడే సత్తా ఉంది.



వెయిట్ లిఫ్టింగ్‌లో బెస్ట్



చింతూరు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఈ బాలిక మట్టిలో మాణిక్యం. వెయిట్ లిఫ్టింగ్‌లో అసమాన ప్రతిభ కనబరుస్తూ అబ్బుర పరుస్తోంది. ప్రస్తుతం +87 కేటగిరిలో తన సత్తాచాటుతోంది. ఇప్పటికే సబ్‌జూనియర్, జూనియర్ విభాగాల్లో 37 పతకాలను సొంతం చేసుకుంది. వాటిలో రాష్ట్రస్థాయిలో 36, జాతీయస్థాయిలో ఒక పతకం సాధించింది. అనకాపల్లి, ఏలూరు, జగ్గయ్యపేట, విజయనగరం, కర్నూలు తదితర కేంద్రాల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో మధుచందన తన సత్తాచాటి 18 బంగారం, 10 రజతం, 8 కాంస్యం పతకాలు సాధించింది. 2023లో బీహార్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని కాంస్య పతకం సాధించింది. త్వరలో కృష్ణాజిల్లాలో నిర్వహించనున్న అండర్-19 స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు శిక్షణ తీసుకొంటోంది.

మధ్య తరగతి కుటుంబమే..

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరుకు చెందిన మధుచందన స్థానిక కస్తూర్బా బాలికల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. తండ్రి గుత్తుల శ్రీనివాసరావు. వీరిది దిగువ మధ్య తరగతి కుటుంబం. రోడ్డు పక్కన బజ్జీల బండే జీవనాధారం. మధుచందనకు వెయిట్ లిఫ్టింగ్‌లో రాణించాలన్న బలమైన కోరిక ఉంది. ఆర్థికలేమి వెనక్కు లాగుతున్నా ఆశయం కోసం ఆమె అహర్నిశలు కష్టపడుతోంది. 2017 నుంచే మధుచందన వెయిట్ లిఫ్టింగ్‌లో శిక్షణ తీసుకుంటోంది. చింతూరులోని శ్రీ వీరభద్ర పవర్ జిమ్ ఆమె శిక్షణ కేంద్రం. ఆది నుంచి జిమ్ యజమాని గోలి గంగాధర్ ఆమెకు శిక్షణ ఇస్తున్నారు. ఈమె కుటుంబ ఆర్థిక పరిస్థితిపై అవగాహన ఉన్న అతడు ఉచితంగానే శిక్షణ ఇస్తున్నారు.



లిటిల్ గ్రాండ్ మాస్టర్

కార్పొరేషన్(కాకినాడ), నవంబరు 13(ఆంధ్రజ్యోతి): గ్రాండ్ మాస్టర్ అవ్వాలన్నది అతడి లక్ష్యం. ఆ దిశగా ప్రయత్నిస్తూ చెస్‌లో ఆ బాలుడు విశేష ప్రతిభ కనబరుస్తున్నాడు. ఇప్పటివరకు 50వరకు పతకాలు సాధించి.. జాతీయస్థాయిలోను మూడు బంగారు పతకాలతో ఆకట్టుకుంటున్నాడు. కాకినాడకు చెందిన సూరాడ యశస్వి సత్యగంగాధర్ కాకినాడ కేంద్రీయ విద్యాలయంలో పదో తరగతి చదువుతున్నాడు. అతడి తండ్రి శ్రీనివాసరావు కాకినాడ ఇంటెలిజెన్స్ డిపార్టుమెంట్‌లో పనిచేస్తున్నారు. తల్లి మహాలక్ష్మి గృహిణి.

చెస్‌పట్ల మక్కువతో..

యశస్వికి చెస్‌పట్ల ఎప్పటినుంచో ఆసక్తి ఎక్కువ. దీన్ని గమనించిన తల్లిదండ్రులు అతడికి కేవీ ప్రసాద్ వద్ద కోచింగ్ ఇవ్వడం ప్రారంభించారు. అలా అతడు అనేక టోర్నమెంట్‌లో పాల్గొంటూ వెళ్లిన ప్రతిచోట విజయం సాధిస్తున్నాడు. కేంద్రీయ విద్యాలయ స్కూల్ తరపున నేషనల్‌లో వరుసగా మూడు బంగారు పతకాలు సాధించాడు. మూడుసార్లు స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు ఎంపికయ్యాడు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో జరిగే అనేక చెస్ టోర్నమెంట్‌లో ఎన్నో బహుమతులు పొందాడు. స్టేట్ లెవల్ చెస్ టోర్నమెంట్‌లో అనేక పతకాలు సాధించాడు. 2018 నుంచి 2024 వరకు చెస్‌లో ఇప్పటివరకు 50 పతకాలు సాధించాడు. ప్రస్తుతం మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్‌లో జరుగుతున్న ఎస్‌జీఎఫ్‌ఐ అండర్-17 చెస్ టోర్నమెంట్‌లో పాల్గొని ఆడుతున్నాడు. గంగాధర్‌కి చెస్ ఫిడే రేటింగ్ 1918గా ఉంది. ఇప్పటివరకు 15 బంగారు పతకాలు పొందాడు. గ్రాండ్ మాస్టర్ కావాలనుకుంటున్న ఈ బాలుడికి ఆల్ ది బెస్ట్ చెబుదాం..

సాఫ్ట్ బాల్ పోటీల్లో గ్రేట్





కరప, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఆమె సాఫ్ట్‌బాల్ పోటీల్లో రాణిస్తూ సత్తా చాటుతోంది. చిన్నప్పటినుంచి క్రీడలపై ఉన్న మక్కువతో ఓపక్క చదువులో రాణిస్తూ తనకిష్టమైన సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరుస్తోంది. ఆమె కాకినాడ జిల్లా కరప మండలం పెద్దాపురప్పాడు గ్రామానికి చెందిన పెద్దిరెడ్ల సాయిసింధూజ. గత ఐదేళ్లలో పలు జాతీయస్థాయిలో పోటీల్లో రాష్ట్ర జట్టు తరపున పాల్గొని పలు పతకాలను సాధించింది. పెద్దాపురప్పాడు జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ జిల్లా సాఫ్ట్‌బాల్ చరిత్రలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారిణిగా గుర్తింపు పొందింది. ఆమె జిల్లా జట్టు తరపున 17 రాష్ట్రస్థాయి పోటీల్లోను, 23 జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని పలు ట్రోఫీలు సొంతం చేసుకుంది. ఢిల్లీ, పంజాబ్, హర్యానా, తెలంగాణా, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో జాతీయస్థాయి క్రీడా పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో రాష్ట్ర జట్టు విజయం సాధించేందుకు దోహదపడింది. 2020లో చైనాలో జరిగిన సాఫ్ట్‌బాల్ అండర్-17 ఆసియా కప్‌లో మన దేశం తరపున ప్రాతినిధ్యం వహించింది. వ్యాయామ ఉపాధ్యాయుడు బీవీవీఎస్ ప్రసాద్ శిక్షణలో జిల్లాకు, రాష్ట్రానికి మంచి గుర్తింపు తీసుకొచ్చింది. ప్రస్తుతం సాయి సింధూజ స్పోర్ట్స్ కోటాలో నూజివీడు ట్రిపుల్‌ఐటీలో సీటు సాధించింది. తల్లిదండ్రులు దయకుమార్, పద్మావతి, పీడీ ప్రసాద్ ప్రోత్సాహంతో సాఫ్ట్‌బాల్ క్రీడల్లో రాణిస్తున్నానని, భవిష్యత్తులో పోలీసుశాఖలో ఉద్యోగం సాధించి ప్రజలకు సేవలు చేయాలన్నది తన ఆకాంక్షని సాయి సింధూజ తెలిపింది.



రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ

కాకినాడ అర్బన్, నవంబరు 13: కాకినాడ రూరల్ రమణయ్యపేట మున్సిపల్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు కె.ముత్యాల ముఖేష్, జె.అభిరామ్, సీహెచ్ ప్రేమ్‌కుమార్ స్విమ్మింగ్, జిమ్నాస్టిక్స్‌లో రాష్ట్రస్థాయి పోటీల్లో తమ సత్తా చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 5నుంచి 7వరకు పల్నాడు జిల్లా నరసారావుపేటలో జరిగిన రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో అండర్-17 బాలుర 200 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ విభాగంలో కె.ముత్యాలముఖేష్ ద్వితీయస్థానం సాధించాడు. డిసెంబరులో గుజరాత్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ పోటీల్లో జె.అభిరామ్, సీహెచ్ ప్రేమ్‌కుమార్ అండర్-17 విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి డిసెంబరులో కోల్‌కత్తాలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాల హెచ్‌ఎం సీబీవీ నాగేశ్వరరావు, పీఈటీ ఎస్‌కే అలీమ్‌పాషా ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

యోగాలో రాణిస్తున్నాడు..

సామర్లకోట, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): పదో తరగతి చదువుతున్న ఆ విద్యార్థి రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో ఎక్కడ యోగా పోటీలు జరిగినా అవార్డులు సాధిస్తున్నాడు. కాకినాడ జిల్లా సామర్లకోట పట్టణ పరిధిలో అయోధ్యరామపురం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో కిలారి యశ్వంత్ పదోతరగతి చదువుతున్నాడు. అతడు ఆరో తరగతి నుంచీ తన తండ్రి కిలారి వీరబాబు వద్దే యోగాసనాలపై ఆసక్తితో శిక్షణ పొందాడు. ఏడో తరగతి నుంచి జిల్లాలోనూ, పొరుగు జిల్లాలైన పశ్చిమగోదావరి, కృష్ణా, విశాఖ వంటి పలు జిల్లాలో జూనియర్స్ యోగాసనాల పోటీల్లో పాల్గొన్నాడు. ఏ పోటీలో పాల్గొన్నా ప్రథమ బహుమతిని కైవసం చేసుకోవడం విశేషం. అతడి తండ్రి ఆటోడ్రైవర్ అయినా యోగాసనాలు వేయడంలో ఎంతో పేరుంది. ఆంధ్ర రాష్ట్రంలోనే కాక ఒడిశా, పశ్చిమబెంగాల్, తెలంగాణ రాష్ట్రాల్లో జరిగిన పలు జాతీయస్థాయి యోగా పోటీల్లో పాల్గొని అత్యద్భుత ప్రతిభ కనబర్చి సభికులను, న్యాయనిర్ణేతలతో శెభాష్ అనిపించేలా యోగాసనాలు ప్రదర్శిస్తున్నాడు. అంతర్‌జిల్లాలస్థాయిలో భీమవరం, నరసాపురం, విజయవాడ, కాకినాడ, బిక్కవోలు తదితర ప్రాంతాల్లో జరిగిన యోగా పోటీల్లో పాల్గొని ప్రథమ బహుమతులు పొందానని యశ్వంత్ తెలిపాడు. తన పాఠశాల ప్రదానోపాధ్యాయులు తోటకూర సాయిరామకృష్ణతోపాటు తల్లిదండ్రులు వీరబాబు, అన్నపూర్ణ ప్రోత్సాహంతో తాను అవార్డులు దక్కించుకోగలుగుతానని అతడు చెప్తున్నాడు.



యోగాసనాలు వేస్తున్న యశ్వంత్

కుస్తీలో సూపర్ టాలెంట్

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఉషు పోటీల్లో రాజమహేంద్రవరం నన్నయ మున్సిపల్ స్కూల్ విద్యార్థిని పి.శ్రుత అత్యుత్తమ ప్రతిభ చాటుతోంది. నన్నయ మున్సిపల్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న ఆమె రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రతిభ కబర్చి పలు పతకాలు సాధించారు. శ్రీకాకుళంలో జరిగిన 68వ ఏపీ ఎస్‌జీఎఫ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఉషు చాంపియన్‌షిప్‌లో రజత పతకం సాధించింది. గతేడాది స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్‌లో భాగంగా జరిగిన బాక్సింగ్‌లో కాంస్య పతకం అందుకుంది. ఇంటర్ అసోసియేషన్ మీట్ నేషనల్ బాక్సింగ్ పోటీల్లో 38కిలోల విభాగంలో(రూరల్ గేమ్స్ విభాగం) ఆమె బంగారు పతకం సాధించింది.



బంగారు పతకంతో శ్రుత




ఇంగ్లిష్‌లో మేటి ఈ బుడతడు



సామర్లకోట, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతానికి చెందిన ఆ చిన్నారి ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడుతూ దుమ్ముదులుపుతున్నాడు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే రెండో తరగతి చదువుతూ పలక సైతం పూర్తిగా పట్టుకోలేని ప్రాయంలో ఆంగ్ల ప్రసంగం చేస్తూ.. స్వాతంత్ర్య దినోత్సవ చరిత్రను ఐదు నిమిషాలపాటు అనర్గళంగా ఉపన్యసించి పాఠశాల విద్యార్థులనే కాదు అధ్యాపక బృందాన్ని సైతం అబ్బురపరిచారు. ఆ బాలుడు సామర్లకోట మండలం గొంచాల గ్రామానికి చెందిన కొల్లా జీవన్‌కుమార్. అతడు ఇదే గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రెండో తరగతి చదువున్నాడు. అతడి ఆంగ్ల ప్రసంగం వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో రాష్ట్ర స్థాయిలో ప్రాచుర్యం పొందాడు. ఈ బుడతడి ఆంగ్ల ప్రసంగాన్ని సామాజిక మాధ్యమాల్లో వీక్షించిన అప్పటి పెద్దాపురం డీఎస్పీ కె.లతాకుమారి స్వయంగా అభినందించి నగదుతోపాటు కొన్ని ఆట వస్తువులను బహుమతులుగా అందజేశారు.

పెన్సిల్ పొట్టుతో చాచా నెహ్రూ పటం



మండపేట, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని మండపేట సంఘం కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాల చిన్నారులు చాచా నెహ్రూ చిత్రపటాన్ని పెన్సిల్ పొట్టుతో తయారు చేశారు. ఈనెల 14న ఆయన జయంతిని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులు పెన్సిల్ పొట్టును నిల్వ చేసి నెహ్రూ చిత్రపటం తయారీకి ఉపయోగించారు. ఐదో తరగతి విద్యార్థినులు తేజస్విని, అలేఖ్య, విషిత, భవాని అరగంటపాటు బుధవారం శ్రమించి చిత్రపటాన్ని తయారు చేశారని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.

ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి..

మరో నామినేషన్ దాఖలు



కాకినాడ జిల్లా కలెక్టర్‌కు ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి నామినేషన్‌ను అందిస్తున్న నారాయణరావు

కలెక్టరేట్(కాకినాడ), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికకు బుధవారం మరో నామినేషన్ దాఖలైంది. మంగళవారం మొదటి నామినేషన్ దాఖలు కాగా మరో నామినేషన్‌తో కలిపి ఇప్పటికి రెండు నామినేషన్లు దాఖలయ్యాయి.

డాక్టర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ద్రాక్షారామకు చెందిన గంధం నారాయణరావు కాకినాడ కలెక్టరేట్‌లో బుధవారం తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్‌కు నామినేషన్ పత్రాలు అందించారు. అనంతరం కాకినాడలోని క్లబ్ ఆవ రణల్లో సమావేశం జరిపారు. ఆయన మాట్లా డుతూ ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్య ర్థిగా తనను ప్రజాస్వామికవాదులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఎస్‌టీయూ, ప్రైవేటు స్కూల్స్ కళాశాలలు వివిధ ప్రజా సంఘాలు బలపరిచి గెలిపించాలని కోరారు. సభను ద్దేశించి ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సాయి శ్రీనివాసు మాట్లాడుతూ ఎస్టీయూ వల్లే రాష్ట్రంలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెరిగాయన్నారు. వారి జీవితాల్లో వెలుగులు నింపాలని, వారిని రెగ్యు లర్ చేయాలని పోరాటం చేస్తున్నామ న్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం ఉపాధ్యాయులు అందరూ సైనికుల్లా పనిచేయాలన్నారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు, ప్రైవేటు స్కూల్స్ యూనియన్ అధ్యక్షులు విశ్వేశ్వరరెడ్డి, శివ, ప్రసాద్, దొరబాబు, చలపతి పాల్గొన్నారు.

నేటి నుంచి సహకార వారోత్సవాలు

కార్పొరేషన్(కాకినాడ), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత సహకార వారోత్సవాలను ఈనెల 14 నుంచి 20 వరకు నిర్వహిస్తున్నట్టు జిల్లా సహకార అధికారి జి.వెంకటకృష్ణ తెలిపారు. వికసిత్ భారత నిర్మాణంలో సహకార సంఘాల పాత్ర అంశంపై వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమాల్లో భాగంగా నేటి ఉదయం 10 గంటలకు డీసీఓ కార్యాలయంలో, పదిన్నరకు డీసీసీబీలోను సహకార ఉద్యమ బలోపేతంపై కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 15న సహకార సంఘాల్లో నూతన ఆవిష్కరణలు, సాంకేతికత అంశాలపై డీసీఎంఎస్‌లో 5.30కు కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 16న కేసీబీఎస్‌లో వ్యవస్థాపకత, ఉపాధి కల్పన నైపుణ్యాభివృద్ధి, 17న కోరంగిలో సహకార సంస్థలు వ్యాపార ప్రయోజక సంస్థలుగా రూపాంతరం చెందే అంశంపై, 18న ఆర్పిపట్నంలో సహకార సంఘాల మధ్య సహకారాన్ని పెంపొందించే అంశంపై, 19న కాకినాడ కోపరేటివ్ టౌన్ బ్యాంకులో బలహీన వర్గాల మహిళలకు, 20న జిల్లాలోని అన్ని పీఏసీఎస్‌ల సిబ్బందితో సమావేశం నిర్వహిస్తామన్నారు.

ఉప్పాడ తీరంలో కెరటాల ఉధృతి

రాకపోకలు బంద్

కొత్తపల్లి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఉప్పాడ తీరంలో సముద్రం అల్లకల్లోలంగా మారింది. పౌర్ణమి దగ్గర కావడం, అల్పపీడనం తోడు కావడంతో బుధవారం రాత్రి రాకాసి కెరటాలు బీచ్‌రోడ్డుపైకి దూసుకొస్తున్నాయి. ఇక్కడి పరిస్థితిని గమనించిన కొత్తపల్లి పోలీసులు ఉప్పాడ బీచ్‌రోడ్డు గుండా వాహనాలు ప్రయాణించకుండా రోడ్డుకు అడ్డంగా బారికేడ్లు ఏర్పాటుచేసి రాకపోకలను నిలిపివేశారు.



సముద్రతీరం వద్ద కెరటాల ఉధృతికి ధ్వంసమైన బీచ్‌రోడ్డు

గండిపోశమ్మ ఆలయ పరిసరాల పరిశీలన

దేవీపట్నం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోనున్న మాతృశ్రీ గండిపోశమ్మ అమ్మవారి ఆలయాన్ని దేవదాయ ధర్మాదాయ శాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ కె.సూర్యారావు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పోలవరం ముంపునకు గురవుతున్న అమ్మవారి గుడి, నిర్మాణం తదితర విషయాలపై అధికారులతో మాట్లాడారు. అమ్మవారి ఆలయాన్ని వేరే ప్రాంతానికి తరలించకుండా అదే ప్రదేశంలో వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించేలా చర్యలు చేపడతామన్నారు. త్వరలో ఆలయ నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని ఆయన తెలిపారు.



గండిపోశమ్మ ఆలయ పరిసరాలు పరిశీలిస్తున్న రీజనల్ జాయింట్ కమిషనర్

పంటబోదెలోకి దూసుకుపోయిన కారు


పి.గన్నవరంలో పంటబోదెలోకి పడిపోయిన కారు

పి.గన్నవరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): పి.గన్నవరంలో ఓ కారు ప్రమాదవశాత్తూ పంట బోదెలోకి దూసుకెళ్లింది. ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. డాక్టర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలానికి చెందిన కడలి సత్యనారాయణ వ్యవసాయశాఖ రిటైర్డ్ ఉద్యోగి. ఆయన కుటుంబం పి.గన్నవరంలో ఇంటి నిర్మాణం నిమిత్తం శ్రీకాకుళం నుంచి కారుపై వస్తుండగా మంగళవారం తెల్లావారుజామున పి.గన్నవరం మండలం బెల్లంపూడి గెదాలమ్మ అమ్మవారి ఆలయం దగ్గర్లో పంటబోదేలోకి దూసుకుపోయింది. దీంతో కారులో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా మరో ఇద్దరు స్వల్పంగా గాయపడ్డారు.

అతి సూక్ష్మ శివలింగం తయారీ


అతి సూక్ష్మ స్వర్ణ శివలింగం..


తయారీలో నిమగ్నమైన కోటేశ్వరరావు

తుని రూరల్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం పర్వదినాన్ని పురస్కరించుకుని శివుడిపై ఉన్న భక్తిభావంతో కాకినాడ జిల్లా తునికి చెందిన స్వర్ణకారుడు కోటేశ్వరరావు అతి సూక్ష్మ స్వర్ణ శివలింగాన్ని తయారు చేశాడు. 100 మిల్లీ గ్రాముల బంగారాన్ని ఉపయోగించి 3గంటల సమయంలో శివలింగాన్ని తయారు చేశాడు. ఆయనకు స్వర్ణకారులు, తుని పట్టణవాసులు నుంచి అభినందనలు తెలిపారు.

కన్నుల పండువగా సత్యదేవుడి నౌకావిహారం



అన్నవరం పంపా నదిలో హంసవాహనంపై విహరిస్తున్న సత్యదేవుడు, అనంతలక్ష్మి అమ్మవార్లు

- ఘనంగా స్వామివారి తెప్పోత్సవం
- భక్తి, శ్రద్ధలతో వీక్షించిన భక్తులు

అన్నవరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): అన్నవరంలో సత్యదేవుడి తెప్పోత్సవం వైభవంగా జరిగింది. సాయంత్రం 5గంటలకు ప్రధానాలయం నుంచి సత్యదేవుడు, అనంతలక్ష్మి అమ్మవార్లను, క్షేత్రపాలకులైన సీతారాములను మేళతాలాలు, వేదమంత్రాల నడుమ ఘాట్‌రోడ్డు గుండా పంపా సరోవర తీరానికి తోడ్కొనివచ్చారు. అక్కడ వివిధ సుగంధభరిత పుష్పమాలికలతో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దిన ప్రత్యేక వేదికపై స్వామి, అమ్మవార్లను, మరో వేదికపై సీతారాములను ఆశీనులు గావించి పండితుల వేదస్వస్తితో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం శ్రీసూక్త పురుషసూక్త విధానంలో తులసిధాత్రి(ఉసిరి, తులసి) పూజను ప్రధానార్చకులు కోట సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో అర్చకస్వాములు నిర్వహించారు. కార్తీకమాసంలో వచ్చే క్షీరాబ్ధి ద్వాదశి రోజున శ్రీ మహావిష్ణువు యోగనిద్ర నుంచి మేల్కొనడానికి ప్రతీకగా ఈ వేడుక జరపడం ఆనవాయితీగా వస్తోంది. శ్రీమ హావిష్ణువు స్వరూపుడైన సత్యదేవుడికి ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ఏటా తెప్పోత్సవం నిర్వహిస్తారు. పంపాతీరంవద్ద ప్రత్యేకపూజలు తర్వాత స్వామి,అమ్మవార్లను, క్షేత్రపాలకులను ప్రత్యేకంగా రూపొందించిన హంస వాహనంలో రుద్రాక్ష మండపంలో ఆశీనులు గావించి వేదస్వస్తి పలుకుతూ హారతులిచ్చారు. అనంతరం పంపాతీరంలో భక్తుల గోవిందనామస్మరణల నడుమ మూడుసార్లు ప్రదక్షిణ చేయించారు. వైదిక కార్యక్రమాలను ఇంద్రగంటి బుల్లి, చామర్తి కన్నబాబు, పాలంకి చిన్న పట్టాభి, వేదపండితులు చిట్టి శివ, గంగబాబు, గొల్లపల్లి ఘనాపాఠి నిర్వహించారు. ఈవో రామచంద్రమోహన్, చైర్మన్ రోహిత్ పాల్గొన్నారు. వేడుకను తిలకించేందుకు విచ్చేసిన ప్రముఖులకోసం ప్రత్యేక గ్యాలరీని ఏర్పాటు చేశారు. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

అంగరంగ వైభవంగా లక్ష్మీనరసింహస్వామి తెప్పోత్సవం

కోరుకొండ, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): కోరుకొండ లక్ష్మీనరసింహస్వామివారి క్షీరాబ్ధి ద్వాదశి పర్వదినం సందర్భంగా బుధవారం రాత్రి దేవుని కోనేటిలో స్వామి తెప్పోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంనుంచి మేళతాళాలు, మంగళవాయిద్యాలు,వేదమంత్రోచ్చారణల మధ్య స్వామిని ప్రత్యేక పల్లకిలో ఆశీనులు గావించి గిరి ప్రదక్షిణగా దేవుని కోనేరు వద్దకు తోడ్కొని వచ్చారు. ఆలయ అనువంశక ధర్మకర్త పరాసరరంగరాజ భట్టర్ ఆధ్వర్యంలో పెద్దింటి, పెరవళి, పెదపాటి అనువంశక అర్చక స్వాములు వైకాసనఆగమశాస్త్రం ప్రకారం స్వామికి దేవుని కోనేరువద్ద ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అన్నవరందేవస్థానం అధికారులు స్వీయ పర్యవేక్షణలో పోలీస్ ఉన్నతాధికారుల బందోబస్తువద్ద స్వామిని కోనేటిలో హంస వాహనంపై ఆశీనులుగావించారు. లక్ష్మీనరసింహస్వామికి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దంపతులు, తహసీల్దార్ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి హంస వాహనం మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రోచ్చారణల మధ్య స్వామి

- అశేషంగా తరలివచ్చిన భక్తజనం

భవనాసిన దివ్యకోనేటిలో మూడుసార్లు హంస వాహనంపై స్వామివారు విహరించారు. ఈ సందర్భంగా కార్తీక దీపాలను వెలిగించి వేద పండితులు, అర్చక స్వాములు తెప్పోత్సవం నుంచి దేవుని కోనేటిలో వదిలారు. కోరుకొండ, కాపవరం, పశ్చిమగోనగూడెం, జంబుపట్నం, శ్రీరంగపట్నం పరిసర గ్రామాల నుంచి వేలాదిమంది భక్తజనం దేవుని కోనేటి వద్దకు చేరుకుని స్వామి తెప్పోత్సవం కన్నుల విందుగా తిలకించి పులకించారు. స్వామిని హంసవాహనంపైనుంచి తోడ్కొని వచ్చి దేవుని కోనేటివద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో ఆశీనులు గావించి ప్రత్యేక సేవాకాలం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దంపతులు, వారి కుటుంబసభ్యులు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తనకాల నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ కర్రి లక్ష్మిసరోజ, మాజీ సర్పంచ్ అడపా వీరబాబు, అన్నవరం దేవస్థానం సూపరింటెండెంట్ రమణ, కోరుకొండ సీఐ వై.సత్యకిషోర్, ఎస్ఐ శ్యామసుందర్ బందోబస్తు నిర్వహించారు.


స్వామికి ప్రత్యేక సేవాకాలం


కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి క్షీరాబ్ధి ద్వాదశి తెప్పోత్సవం

కొండ చిలువ హల్‌చల్

మోతుగూడెం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): చింతూరు మండలం మోతుగూడెం పోలీస్‌స్టేషన్ వద్ద పది అడుగుల కొండ చిలువ హల్‌చల్ చేసింది. దీన్ని గమనించిన ఏపీఎస్పీ కానిస్టేబుల్ పట్టుకుని అడవిలో వదిలిపెట్టారు.


కొండ చిలువను అడవిలో వదులుతున్న దృశ్యం

41వ సారి రక్తదానం చేసిన ఉపాధ్యాయుడు

కొత్తపల్లి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం మూలపేట సెజ్ పునరావాస కాలనీ ప్రాథమిక ఎలిమెంటరీ పాఠశాల ఉపాధ్యాయుడు అడపా వెంకట శ్రీనివాసరావు 41వ సారి రక్తదానం చేశారు. తలసేమియా చిన్నారుల కోసం కాకినాడ చేయూత బ్లడ్ బ్యాంక్ గురువారం ఏర్పాటు చేసిన శిబిరంలో ఆయన ఈ రక్తదానం చేశారు. ఆయన చేయూత బ్లడ్‌బ్యాంక్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.


రక్తదానం చేస్తున్న ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు

1250 కిలోల నకిలీ టీపొడి పట్టివేత

గోకవరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): గోకవరం మండలం రంపఎర్రంపాలెం గ్రామంలో గోకవరం పోలీసులు దాడి చేసి 31 బస్తాల్లో నిల్వ చేసిన 1250 కిలోల నకిలీ టీపొడిని బుధవారం స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి గోకవరం ఎస్ఐ పవన్ కుమార్ విలేకరులకు తెలిపిన వివరాలివి. తమకు అందిన సమాచారం మేరకు రంపఎర్రంపాలెంలోని శ్రీ వెంకటరామ రైస్‌మిల్‌కు వెళ్లి తనిఖీ చేయగా అందులో అక్రమంగా తయారు చేస్తున్న నకిలీ టీపొడిని గుర్తించామన్నారు. 31 బస్తాల్లో 1250 కిలోల టీపొడిని పట్టుకున్నామన్నారు. టీపొడి తయారు చేయడానికి ఉపయోగించే ముడిసరుకు క్రీం కలర్ కలిగిన బ్యాగులు 15, బూడిద రంగు కలిగిన బ్యాగులు 14, బట్టల సోడా 2 బ్యాగులను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. కోరుకొండ సీఐ వై.సత్యకుమార్ ఆదేశాల మేరకు జిల్లా గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్, రెవెన్యూ అధికారుల సమక్షంలో టీపొడి శాంపిళ్లను తీసి ల్యాబ్‌కి పంపించామన్నారు.నకిలీ టీపొడి, ముడిసరుకులను సీజ్ చేశామని వారిపై కేసు నమోదు చేసి చర్యలుతీసుకుంటామని ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపారు.


నకిలీ టీపొడితో పట్టుబడిన బస్తాలు

భారీగా సెల్‌ఫోన్ల రికవరీ

- కాకినాడలో 600 సెల్‌ఫోన్లు బాధితులకు అప్పగింత
- మొబీ ట్రాక్ కాకినాడ పోలీస్‌కి విశేష స్పందన
- కాకినాడ ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపిన బాధితులు

కాకినాడ క్రైం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో భారీగా సెల్‌ఫోన్లు రికవరీ చేశారు. కాకినాడ జిల్లా చోరీకి గురైన రూ.78లక్షల విలువ చేసే 600 మెగా సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని ఎస్పీ బాధితులకు అప్పగించారు. జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న మొబీ ట్రాక్ కాకినాడ పోలీస్ సేవలకు విశేష స్పందన లభిస్తోంది. ఖరీదైన సెల్‌ఫోన్లను తమకు అప్పగించిన ఎస్పీకి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. కాకినాడజిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో చోరీకి గురైన సెల్‌ఫోన్లను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రదర్శించారు. వీటిని పరిశీలించి సంబంధిత సెల్‌ఫోన్ల బాధితులకు అందించారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో చోరీ, మిస్ అయిన ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానంతో మొబీ ట్రాక్ కాకినాడ పోలీస్ సేవల ద్వారా స్వాధీనం చేసుకున్నామన్నారు. రూ.78లక్షల విలువ చేసే 600 సెల్‌ఫోన్లను సంబంధిత లబ్ధిదారులకు అందించామన్నారు. ఇప్పటివరకు మొబీ ట్రాక్ కాకినాడ పోలీస్ సేవల్లో ఇదే మెగా సెల్‌ఫోన్ల రికవరీగా నిలిచిందన్నారు. సెల్‌ఫోన్ల రికవరీలో భాగంగా కాకినాడ ఐటీ కోర్ బృందం, జిల్లాలోని పోలీస్‌స్టేషన్ల క్రైం బృందాల సంయుక్త కృషితో పెద్ద ఎత్తున రికవరీ చేశామన్నారు. సెల్‌ఫోన్ చోరీకి గురైనా, మిస్సింగ్ అయినా మొబీ ట్రాక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రికవరీ కోసం విశేష కృషి చేసిన ఐటీ కోర్ టీం ఇన్‌స్పెక్టర్ డి.దుర్గాప్రసాదరెడ్డి, ఐటీ కోర్ బృందం సభ్యులు, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐ, సిబ్బందిలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. చోరీకి గురైన ఖరీదైన సెల్‌ఫోన్లను రికవరీ చేసి తమకు అందజేసిన ఎస్పీ విక్రాంత్‌పాటిల్, పోలీసు అధికారులు, సిబ్బంది లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.


పోలీసులు స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్లు


విద్యార్థినికి సెల్‌ఫోన్ అందిస్తున్న కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

కడియంలో ట్రైనీ కలెక్టర్ల పర్యటన


కడియపులంక అంతరాష్ట్ర పూలమార్కెట్‌లో ట్రైనీ కలెక్టర్లకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

కడియం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): వివిధ రాష్ట్రాలకు చెందిన ట్రైనీ కలెక్టర్లు క్షేత్రస్థాయి రెండురోజుల శిక్షణలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా కడియం మండలంలోని కడియపులంక, కడియం గ్రామాలను బుధవారం సందర్శించారు. ట్రైనీ కలెక్టర్లు అనురాగ్ బాబెల్(టీమ్ లీడర్), ప్రియారాణి, ఎస్.బేగం, పారత్, కె.భక్తి, నిరంజన్ జయదేవరావు (అసిస్టెంట్ టీమ్ లీడర్), టి.నాగి, ఎ.మిశ్రా, స్నేహ పన్నాలు బృందంగా ఈ గ్రామాలను సందర్శించారు. కడియపులంకలో సర్పంచ్ ఇన్‌చార్జి పాటంశెట్టి రాంజీ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పంతం గణపతి వారికి స్వాగతం పలికారు. పూలమార్కెట్‌లో పూల ఉత్పత్తి, ఏఏ ప్రాంతాలకు పూలు సరఫరా అవుతున్నాయి. ఈ ప్రాంతంలో పండే పూలు, ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకునే పూలు తదితర విషయాలను వ్యాపారులను అడిగారు. అనంతరం కడియం మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్నారు. ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్ వారికి స్వాగతం పలికారు. మండల పరిషత్‌లో ఉన్న శాఖలు, అభివృద్ధి పనులు అమలు వంటి వాటిని పరిశీలించారు. మహిళా సమాఖ్య భవనంలో మహిళలు తయారు చేస్తున్న అగరబత్తీ కేంద్రాన్ని ట్రైనీ కలెక్టర్ల బృందం సందర్శించారు. తయారీ విధానం, మార్కెటింగ్, తయారీకి వాడే పదార్థాలు వంటి వాటిని అడిగి తెలుసుకున్నారు. మహిళా ట్రైనీ కలెక్టర్లు అగరబత్తీలను తయారు చేసే మహిళలతో కలిసి అగరబత్తీలను తయారు చేశారు. కడియంలో ఉన్న పరిశ్రమను పరిశీలించారు. ఉత్పత్తి మార్కెటింగ్ వంటి విషయాలు తెలుసుకున్నారు. అనంతరం కడియం గ్రామ పంచాయతీకి చేరుకున్నారు. సర్పంచ్ మోసిగంటి సత్యవతి, ఉపసర్పంచ్ వెలుగుబంటి రఘురామ్(నాని)లు ట్రైనీ కలెక్టర్ల బృందానికి స్వాగతం పలికారు. అక్కడ మహిళలు కొబ్బరి పీచుతో తయారు చేస్తున్న వివిధ ఉత్పత్తులను పరిశీలించారు. డీఆర్‌డీఏ పీడీ ఎన్వీవీఎస్ మూర్తి, ఎంపీడీవో రమేష్, ఉద్యానశాఖ అధికారి సుధీర్‌కుమార్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.


కడియంలో అగరబత్తీలు తయారు చేస్తున్న ట్రైనీ కలెక్టర్లు

నా చిన్ననాటి కల

అనురాగ్, రాజస్థాన్,
ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ - ఐఎఫ్ఎస్



మాది రాజస్థాన్ రాష్ట్రం. సివిల్స్‌లో మంచి ర్యాంకు సాధించి జాతీయ కొలువు సాధించాలనేది నా చిన్ననాటి కల. బెంగుళూరు దయానందసాగర్ విశ్వవిద్యాలయంలో బీటెక్ కంప్యూటర్ సైన్సు చదివాను. ఫారెస్టు అధికారి పి.శ్రీనివాస్ నాకు ఆదర్శం. తల్లిదండ్రులు, కుటుంబసభ్యుల ప్రోత్సాహంతో డిల్లీలో శిక్షణ పొంది ఇండియన్ ఫారెస్టు సర్వీస్ ఉద్యోగం సాధించాను.

మంచి ర్యాంకు సాధించా

అటుల్, ఉత్తరప్రదేశ్,
ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ - ఐఎఫ్ఎస్



మాది ఉత్తర ప్రదేశ్. డిల్లీ విశ్వవిద్యాలయంలో బీఎస్సీ(భౌతికశాస్త్రం) చదివాను. సివిల్స్ ప్రిపేరవుతూ యూపీఎస్సీలో మంచి ర్యాంకు సాధించాను. ఇండియన్ ఫారెస్ట్ సర్వీసెస్ అధికారి జయశంకర్ నాకు స్ఫూర్తి. తండ్రి ఉపాధ్యాయుడు. తల్లి గృహిణి. సోదరి పీహెచ్‌డీ చదివి ఉద్యోగంలో ఉన్నారు.

తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంది

నిరంజన్, మహారాష్ట్ర, ఇండియన్ పోలీస్ సర్వీస్ - ఐపీఎస్



మాది మహారాష్ట్ర. పూణే విశ్వవిద్యాలయంలో బీటెక్ మెకానికల్ ఇంజనీరింగ్ చదివాను. ఇండియన్ సర్వీసెస్‌లో మంచి హోదాలో చూడాలనేది మా తల్లిదండ్రుల కల. వారి ప్రోత్సాహంతో యూపీఎస్సీలో మంచి ర్యాంకు సాధించి ఇండియన్ పోలీస్ సర్వీస్ ఉద్యోగం సాధించాను.

మంచి ఉద్యోగం కల

సహిదా, తమిళనాడు,
ఇండియన్ రెవెన్యూ సర్వీస్ - ఐఆర్ఎస్



మాది తమిళనాడు. సివిల్ సర్వీసెస్‌లో మంచి ఉద్యోగం పొందాలనేది కల. తల్లిదండ్రుల ప్రోత్సాహం తోడైంది. ప్రణాళికాబద్ధంగా చదివగా ఇండియన్ రెవెన్యూ సర్వీస్ ఉద్యోగం లభించింది.

హత్య కేసులో నిందితుడికి జైలు

జగ్గంపేట, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): హత్య కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడికి పెద్దాపురం ఏడీ ఫాస్ట్‌ట్రాక్ జిల్లా కోర్టు జీవిత ఖైదు విధిస్తూ బుధవారం తీర్పు చెప్పింది. సీతానగరం గ్రామానికి చెందిన వానిశెట్టి సింహాచలం, నైనపె శ్రీను కల్లు గీత కార్మికులు. ఇద్దరూ పక్కపక్కనే వ్యాపారం చేస్తుండేవారు. సింహాచలం భార్యతో శ్రీను వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. దీనికి బత్తిన భవానీ అనే మహిళ సహకరించేది. ఈ విషయం తెలుసుకున్న సింహాచలం వెంట తెచ్చుకున్న కల్లు గీత కత్తితో నరికాడు. దీంతో ఆమె అక్కడికక్కడే చనిపోయింది. తర్వాత వెంటనే కల్లు అమ్ముతున్న శ్రీను వద్దకు వెళ్లి అతడిని నరికాడు. అతడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. ఈ ఘటన 2013 ఏప్రిల్ 11వ తేదీన జరిగింది. దీనిపై విచారణ చేసిన కోర్టు సింహాచలానికి జీవిత ఖైదు విధించింది.

రైలు ఢీ కొని వ్యక్తి మృతి

తుని రూరల్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): తుని రైల్వే స్టేషన్ శివారు ఓ వ్యక్తిని గుర్తు తెలియని రైలు ఢీకొనడంతో మృతి చెందాడు. రాజీవ్ కాలనీ ఎదురుగా పట్టాలు దాటుతుండగా విశాఖపట్నం వైపు వెళుతున్న రైలు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. మృతదేహం వద్ద ఏ ఆధారాలు లేకపోవడంతో కేసు నమోదు చేసిన రైల్వే ఎస్ఐ శ్రీనివాసరావు మృతదేహాన్ని ఏరియా హాస్పటల్ మార్చురీకి తరలించారు. మృతుడి సంబంధీకులు ఎవరైనా ఉంటే తుని రైల్వే పోలీసులను 9490619020లో సంప్రదించాలని కోరారు.

ఎటపాకలో వ్యాయామ ఉపాధ్యాయుడి ఆత్మహత్య


నాగరాజు (ఫైల్)

ఎటపాక, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో వ్యాయామ(పీఈటీ) ఉపాధ్యాయుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎటపాక మండలం కేఎన్‌పురం(కొత్తూరు నారాయణపురం)కు చెందిన కణితి నాగరాజు (28) కుటుంబ కలహాలతో 3రోజుల క్రితం పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు ఆయన్ను భద్రాచలం ఏరియా వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మంగళవారం అర్ధరాత్రి మృతి నాగరాజు చెందాడు. వ్యాయామ ఉపాధ్యాయుడిగా రాజవొమ్మంగి జడ్పీ హెచ్ఎస్‌లో ఈయన పనిచేస్తున్నాడు. ఆయన భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఇసుక తవ్వడానికి వెళ్లి వ్యక్తి మృతి

కోటనందూరు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): తాండవ నదిలోకి ఇసుక తవ్వకానికి వెళ్లిన వ్యక్తి నీటి మునిగి మృతిచెందాడు. పోలీసులు వివరాల ప్రకారం.. కాకినాడ జిల్లా కోటనందూరు మండలం బొద్దవరం గ్రామానికి చెందిన కొత్తపల్లి అప్పలనాయుడు (40) గ్రామ శివారులో గల అర్తమూరు రెవెన్యూలో తాండవనదిలో బుధవారం ఇసుక తవ్వకానికి ఎడ్లబండితో వెళ్లాడు. లోతు ఎక్కువగా ఉండడంతో పాటు పెద్దగొయ్యి కూడా ఉండడం గమనించకపోవడంతో నీటిలో పడిపోయాడు. దీంతో కింద పడినవ్యక్తి పైకి రాలేదు. ఎడ్లబండి కూడా మునిగిపోవడంతో ఒక ఎద్దు కూడా చనిపోయింది. దీంతో ఆ కుటుంబంలో విషాదచాయలు అలముకున్నాయి. వ్యవసాయ కూలీ పని చేసుకుంటున్న ఆ కుటుంబం రోడ్డున పడింది. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని అతికష్టంమీద పైకి తీసి పోస్టుమార్టం నిమిత్తం తుని ఏరియా ఆసుపత్రికి తరలించామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్టు ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు.


నదిలో నుంచి అప్పలనాయుడు మృతదేహాన్ని బయటకు తెస్తున్న దృశ్యం

ఉచిత మెగా వైద్య శిబిరం

అయినవిల్లి, నవంబరు13(ఆంధ్రజ్యోతి): స్వచ్ఛంద సేవకుడు అందే గణపతి (గనీబాయ్) ఆధ్వర్యంలో వెలువలపల్లిలో ఉచిత వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. వృద్ధులు, మహిళలకు పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పలు విభాగాలకు చెందిన వైద్య నిపుణులు వైద్య సేవలందించారు.

పొలం పిలుస్తోంది

అంతర్వేది, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మోరి, మోరిపోడు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. స్థానిక రైతులకు ప్రభుత్వ సబ్సిడీ పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం దాళ్వా సాగు చేసుకునే రైతులకు వరి విత్తనాలను సబ్సిడీపై అందించినట్టు వ్యవసాయాధికారి పీవీ నరసింహారావు తెలిపారు.

చెత్త తరలింపును అడ్డుకున్న వార్డు ప్రజలు




టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు పిచ్చిక శ్యామ్‌ను, మహిళా నాయకురాలు పూర్ణిమను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

- పోలీసుల మోహరింపు-గ్రామంలో ఉద్రిక్తత
- టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్యామ్‌తో సహా పలువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

అమలాపురంరూరల్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): 45రోజుల అనంతరం బండారులంకలో ట్రాక్టర్లపై చెత్తను సేకరించారు. గతంలో అధికారులు ఇచ్చిన హామీ మేరకు చెత్తను పాత ప్రాంతంలో డంపింగ్ చేయడానికి వీలులేదంటూ 16వవార్డు ప్రజలు బుధవారం స్థానిక వీరభద్రస్వామి గుడి సెంటర్‌లో ఆందోళనకు దిగారు. అప్పటికే ఆర్డీవో కె.మాధవి ఆదేశాల మేరకు పోలీసులు, ప్రత్యేక బలగాలు అక్కడికి చేరుకోవడంతో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు తర్జనభర్జనలు జరిగాయి. చివరకు పోలీసులు టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు పిచ్చిక శ్యామ్‌తో సహా 40మందిని అదుపులోకి తీసుకుని తాలూకా పోలీసుస్టేషన్‌కు తరలించారు. గ్రామంలోని చెత్తను యథావిధిగా డంపింగ్ యార్డుకు ట్రాక్టర్లతో తరలించే కార్యక్రమం పంచాయతీ చేపట్టింది.

ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని..

అమలాపురం ఆర్డీవో కె.మాధవి, డీఎల్‌పీవో పి.బొజ్జిరాజు, తహశీల్దార్ కిశోర్‌బాబుతో సహా పలువురు అధికారులు గ్రామపెద్దలతో చర్చలు జరిపారు. సమస్య పరిష్కారానికి నోచుకోకపోవడంతో పాటు పేరుకుపోయిన చెత్తతో ప్రజారోగ్యం దెబ్బతింటుందని ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీంతో ఆర్డీవో ఆదేశాలతో బుధవారం ఉదయం డివిజన్, మండలస్థాయి అధికారులు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు గ్రామానికి చేరుకున్నారు. అమలాపురం తాలూకా, అల్లవరం, ఉప్పలగుప్తం ఎస్‌ఐలు వై.శేఖర్‌బాబు, జి.హరీష్, రాజేష్, చిరంజీవి, పోలీసు బలగాలు, ప్రత్యేక బలగాలు గ్రామానికి చేరుకున్నాయి. ప్రజారోగ్యం దృష్ట్యా చెత్తను డంపింగ్ యార్డుకు తరలిస్తున్నామని చెప్పి ట్రాక్టర్లపై ప్రత్యేకంగా నియమించిన సిబ్బందితో చెత్తను సేకరించారు. అప్పటికే వీరభద్రస్వామి గుడిసెంటర్‌లో వార్డు ప్రజలు చేరుకుని ట్రాక్టర్లను అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసులు టీడీపీగ్రామకమిటీ అధ్యక్షుడు శ్యామ్‌తో సహా పలువురిని అదుపులోకి తీసుకుని పోలీసుస్టేషన్‌కు తరలించారు. వ్యక్తిగత పూచీకత్తులపై విడిచిపెడతామని పోలీసులు చెప్పినప్పటికీ సమస్యను పరిష్కరించాలని, చెత్తవేయకుండా ఇచ్చిన హామీని అమలు చేయాలని, తమను ఎందుకు అదుపులోకి తీసుకున్నారో చెప్పాలని వారంతా రాత్రివరకు భీష్మించుకుని పోలీసుస్టేషన్‌లోనేఉండిపోయారు. మాజీ జడ్పీటీసీ శంకరమూర్తి పోలీసుస్టేషన్‌కు చేరుకుని అధికారులతో చర్చిస్తున్నారు.

కుండలేశ్వరంలో భక్త జనం పూజలు




కాట్రేనికోన: కుండలేశ్వరస్వామి, అయినవిల్లి సిద్ధివినాయక ఆలయంలో భక్తుల రద్దీ

కాట్రేనికోన, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): క్షీరాబ్ది ద్వాదశి సందర్భంగా కుండలేశ్వరంలో బుధవారం అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు. గౌతమినదిలో స్నానాలాచరించి గోదావరి మాతను పూజించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు కాళ్ళకూరి కామేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలోని రుక్మిణీసమేత వేణుగోపాలస్వామి, ఆంజనేయస్వామి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, కనకదుర్గ దేవతలను భక్తులు దర్శించుకున్నారు. ఆలయ ఆవరణలో గోకరకొండ సత్తిబాబు, గంగుమళ్ళ భాను, తోరం రాము ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నసమారాధనలో 2000మంది పాల్గొన్నట్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో త్సవటపల్లి నాగు, నంద్యాల వెంకటేశ్వరరావు, గంగుమళ్ళ భద్రరావు, మోటిపల్లి శ్రీను, సలాది సతీష్, చిక్కం ఆనందకుమార్, అడపా శివ, అడపా వెంకటేశ్వరరావు, గంగుమళ్ళ శంకర్, మీసాల బాలచంద్రరావు పాల్గొన్నారు.

సిద్ధివినాయకుడికి అభిషేకాలు

అయినవిల్లి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): అయినవిల్లి శ్రీసిద్ధివినాయక ఆలయం కార్తీక ద్వాదశి సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. భక్తులు సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చి స్వామికి అభిషేకాలు, పూజలు జరిపించుకున్నారు. విశాఖపట్నానికి చెందిన మయూఖ కుటుంబ సభ్యులు శ్రీవిఘ్నేశ్వర అన్న ప్రసాద ట్రస్టుకు రూ.10,116, విజయవాడకు చెందిన ముక్కవల్లి రవీంద్రనాథ్ కుటుంబ సభ్యులు రూ.10,116, రాజమహేంద్రవరానికి చెందిన శీలం వెంకటమోహన్-శ్రీదేవి దంపతులు రూ.10,116 విరాళాలు అందజేశారు. దాతలకు ఆలయ ప్రధానార్చకులు ఆశీర్వచనం అందజేసి, శేషవస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు.

క్షీరాబ్ది ద్వాదశ పూజలు

అంబాజీపేట, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం సందర్భంగా క్షీరాబ్దిద్వాదశ పూజలు మండలంలోని పలు ఆలయాల వద్ద ఘనంగా నిర్వహించారు. మహిళలు ఉసిరిచెట్టు కొమ్మను తీసుకువచ్చి ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. క్షీరాబ్ది ద్వాదశి నాడు తులసీ చెట్టుకు ఉసిరిచెట్టుకు కల్యాణం జరిపించడం ఆనవాయితీగా వస్తుంది. ఇలా కల్యాణం చేయడం వల్ల సకల కోరికలు, నెరవేరతాయని, అష్టైశ్వర్యాలు సమకూరుతాయని భక్తుల నమ్మకం. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

వైష్ణవాలయాల్లో ప్రత్యేక పూజలు

మలికిపురం, నవంబరు13(ఆంధ్రజ్యోతి): క్షీరాబ్ది ద్వాదశి సందర్భంగా మండలంలోని రామాలయాలు, వైష్ణవాలయాల్లో ప్రత్యేక పూజలుజరిపారు. మలికిపురం, మేడిచర్లపాలెం, రామరాజులంక, లక్కవరం తదితర గ్రామాల్లో గ్రామోత్సవాలు నిర్వహించారు. మోరి నుంచి సీతారాముల వారిని ప్రత్యేకమైన పల్లకీ అలంకరించి ఏటా నిర్వహించే పద్ధతిలో చింతలమోరి తీసుకువెళ్లారు.

జిల్లాలో 282 గ్రామాల్లో పశుగణన



గంగలకుర్రులో సర్వేను పరిశీలిస్తున్న జిల్లాపశువైద్యాధికారి వెంకట్రావు

అంబాజీపేట, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఉన్న పాడిరైతులు, పశువుల సమాచారం కోసం పశుగణన చేపడుతున్నామని జిల్లా పశుసంవర్ధశాఖ అధికారి డాక్టర్ ఓ.వెంకట్రావు తెలిపారు. గంగలకుర్రులో జరుగుతున్న పశుగణన కార్యక్రమాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ జిల్లాలో 426గ్రామాలుండగా 282గ్రామాల్లో పశుగణన సర్వేకు సిబ్బందిని నియమించామన్నారు. ప్రతి ఇంటి వద్ద గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు, పందులు, కుక్కలు, గుర్రాలు, గాడిదలు, కోళ్లు, బాతులు ఇతర జంతువల సమచారాన్ని పూర్తిస్థాయిలో సేకరిస్తామన్నారు.2019పశుగణన ప్రకారం 4.93లక్షల నివాస గృహాలు ఉన్నాయన్నారు. పశుగణన పూర్తయిన నివాసానికి గుమ్మం కుడివైపు భాగంలో సర్వే సిబ్బంది స్టిక్కర్‌ను అతికిస్తారన్నారు. ఈపశుగణన ఆధారంగా అవసరమైన వారికి చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటు, ప్రోత్సహకాలు, దాణ, పచ్చిమేతకు అవసరమైన వాటిని గుర్తించి ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. పెంపుడు, వీధి కుక్కల కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌పై అంచనా వేయవచ్చన్నారు. సహాయ సంచాలకులు డాక్టర్ ఎల్.విజయసాయిరెడ్డి, మండల పశువైద్యాధికారి డి.రాజేంద్రప్రసాద్, పశువైద్య సహాయకులు ఉన్నారు.

రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్‌గా ధర్మారావు



ముమ్మిడివరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): చిన కొత్తలంక గ్రామానికి చెందిన గొల్లపల్లి ధర్మారావును రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమింపచేశారు. ధర్మారావు చినకొత్తలంక, మర్లపాలెం, గేదెల్లంక గ్రామాలకు సంబంధించి టీడీపీ యూనిట్ ఇన్‌చార్జిగా పనిచేస్తున్నారు. ఇరవై ఏళ్లుగా పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. రజక సంఘ మండల అధ్యక్షుడిగా పనిచేశారు. ఆయనకు పలువురుఅభినందనలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నెరవేరుస్తానన్నారు.

విప్ పదవి పట్ల సంబరాలు



ఐ.పోలవరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబుకు శాసనసభలో విప్ పదవి లభించడంపై కూటమి నాయకుల సంబరాలు జరుపుకున్నారు. బుధవారం మురమళ్ళ క్యాంపు కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద ఆధ్వర్యంలో కూటమి నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్‌గా తాళ్ళరేవు మండలానికి చెందిన టేకుమూడి లక్ష్మణరావు ఎంపికపై నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గుత్తుల సాయి, కాకర్లపూడి రాజేష్, సాగిరాజు సూరిబాబురాజు, చెల్లి అశోక్, తాడి నరసింహారావు, రాయపురెడ్డి నీలకంఠేశ్వరరావు, సాకా సీతాదేవి, లంకలపల్లి దుర్గాదేవిమునిరాజు, గోదాశి పుండరీష్, సలాది రాజా, ఉంగరాల బూరిబాబు, బొంతు శ్రీరాములు, సాగిరాజు పుల్లంరాజు, కఠారి నాని పాల్గొన్నారు.

బడి బస్సు వచ్చింది.. ఎమ్మెల్యే దేవకు కృతజ్ఞతలు



అంతర్వేదిపల్లిపాలెం బడి బస్సు రావడంతో ఆనందం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, గ్రామస్తులు

అంతర్వేది, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): సఖినేటిపల్లి మండలంలో చివరి మండలంగా ఉన్న అంతర్వేదిపల్లిపాలెం గ్రామానికి బడి బస్సు రావడంతో విద్యార్థులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. అంతర్వేది పల్లిపాలెం గ్రామానికి తెల్లవారుజామున, మధ్యాహ్నం వచ్చే రాజమహేంద్రవరం బస్సు తప్ప మరే ఏ బస్సు కూడా అంతర్వేది పల్లిపాలెం గ్రామానికి రాకపోవడం అటు విద్యార్థులు, ఇటు గ్రామస్తులు నానా ఇబ్బందులు ఎదుర్కొన్నామని దీనిపై స్థానిక ఎమ్మెల్యే దేవ వరప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. దీనిపై ఎమ్మెల్యే స్పందించి డిపో మేనేజర్‌తో మాట్లాడి ఉదయం, సాయంత్రం అంతర్వేది పల్లిపాలెం గ్రామానికి బస్సు రాకపోకలకు కృషి చేసినందుకు నాయకులు, గ్రామస్తులు, విద్యార్థులు, ఎమ్మెల్యే దేవ, డిపో మేనేజర్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు. స్థానిక నాయకులు పొన్నాల విజయ్, పి.జయకృష్ణ, బి.రమేష్(దోణి), పి.పరమేష్, కె.స్వామి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి పడిపూజ

మామిడికుదురు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): పెదపట్నంలంక గ్రామంలో అయ్యప్పస్వామి పడిపూజ మంగళవారం రాత్రి ఘనంగా జరిగింది. గ్రామానికి చెందిన కొమ్ముల సాయి మణికంఠ ఆధ్వర్యంలో జరిగిన పూజలో అధిక సంఖ్యలో అయ్యప్పస్వాములు పాల్గొని పూజలు చేశారు. విఘ్నేశ్వరపూజ, కుమారస్వామి పూజ, అయ్యప్పస్వామికి పంచామృతాలతో అభిషేకాలు తదితర పూజా కార్యక్రమాలను ఘనంగా చేశారు. కార్యక్రమంలో తొమ్మిదేళ్ల చిన్నారి తోట లావణ్య స్వామియే అయ్యప్ప అంటూ చేసిన నృత్యం ఆకట్టుకుంది.

కమిషనర్‌ను కలిసిన దళిత చైతన్యవేదిక నాయకులు



విజయవాడలో రాష్ట్ర ఎస్సీ కమిషనర్ డిప్యూటీ డైరెక్టర్ జీవన్‌కుమార్ పుత్రకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

రాజోలు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఎస్సీ కమిషనర్ డిప్యూటీ డైరెక్టర్ బి.జీవన్‌కుమార్ పుత్రను బుధవారం విజయవాడలో దళిత చైతన్యవేదిక నాయకులు కలిశారు. ఈసందర్భంగా రాజోలు అంబేడ్కర్ సామాజిక భవనంలో దళిత చైతన్యవేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకృష్ణ, రాజోలు వైస్ ఎంపీపీ పొలమూరి శ్యామ్‌బాబు మాట్లాడుతూ ప్రతీ నెల ఆఖరి తేదీన పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యతను సంబంధిత అధికారులు విస్మరిస్తున్నారని, రాష్ట్ర ఎస్సీ కమిషనర్ డిప్యూటీ డైరెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ఫిర్యాదు చేశామని తెలిపారు. రాజోలు మండలంలో ఈఏడాది సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో సోంపల్లి, చింతలపల్లి గ్రామాల్లో జరిగిన అవగాహన సదస్సులకు మండలస్థాయి అధికారులు హాజరు కాలేదని ఆయన దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు.త్వరలో జాతీయ ఎస్సీ కమిషన్ (న్యూఢిల్లీ)ను కూడా కలవనున్నట్టు వారు తెలిపారు.

రీసర్వే గ్రామసభలు

అంతర్వేది, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన రీసర్వే ప్రాజెక్టులో భాగంగా అంతర్వేదిపాలెం, వీవీమెరక గ్రామాల్లో బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. గ్రామాల్లోభూములన్నీ రీసర్వే నిమిత్తం గ్రామసభలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించామన్నారు. రైతులు వారి భూమి దస్తావేజులు, ఆధార్, రెండు ఫొటోలు, బ్యాంకు పాసుబుక్ జిరాక్సులు గ్రామ వీఆర్వోకు అందజేయాలని తహశీల్దార్(ఎఫ్ఏసీ) భాస్కర్ తెలిపారు. సర్వేయర్ భద్రరాజు, సర్వేయర్లు, వీఆర్వోలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బెల్టుషాపుపై దాడి.. వ్యక్తి అరెస్టు

ముమ్మిడివరం,నవంబరు13(ఆంధ్రజ్యోతి): కొత్తలంకలో బెల్టుషాపు నిర్వహిస్తున్న చప్పిడి దుర్గాప్రసాద్‌ను అదుపులోకి తీసుకుని, 30 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్టు ఎక్సైజ్ సీఐ ఎల్.చిరంజీవి తెలిపారు. నిందితుడిని కోర్టుకు హాజరుపరిచి మద్యం సీసాలను సీజ్ చేసినట్టు సీఐ తెలిపారు. ఈదాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ రవితేజ, సిబ్బంది ఉన్నారు.

బెల్టుషాపు నిర్వాహకుడి అరెస్టు

ఉప్పలగుప్తం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): కిత్తనచెరువులో మద్యం బెల్టు షాపు నిర్వహిస్తున్న జల్లి గంగాధరరావును బుధవారం ఎక్సైజ్ ఎస్ఐ బాలాజీ అరెస్టు చేశారు. పది క్వార్ర్ మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు.

రైల్వే లైన్ అలైన్‌మెంట్ మార్చాలి



రైల్వేలైన్ సర్వేను అడ్డగించిన గ్రామస్తులు

మలికిపురం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): రైల్వేలైన్ అలైన్‌మెంట్ కుదరదని గ్రామస్తులు సర్పంచ్ ఆధ్వర్యంలో రెవెన్యూ, రైల్వే అధికారులకు తెలిపారు. బుధవారం మట్టపర్రు, గుడిమెళ్లంకలలో రైల్వేలైన్ సర్వేకు రైల్వేలైన్ అధికారులతో పాటు రెవెన్యూ అధికారులు వెళ్లారు. గుడిమెళ్లంకలో సర్వే చేయడానికి ప్రయత్నించగా సర్పంచ్ బండి విజయకుమారి ఆధ్వర్యంలో గ్రామస్తులు మంచినీటి చెరువు మీదుగా లైన్ కుదరదని అధికారులకు తెలిపామని, జిల్లా కలెక్టర్ తగు నిర్ణయం తీసుకునే వరకు ప్రస్తుతం సర్వే ఆపాలన్నారు. తహశీల్దార్ టి.శ్రీనివాస్ వారికి నచ్చచెప్పడానికి ప్రయత్నించారు. వారు ససేమిరా అనడంతో మట్టపర్రులో సర్వే కొనసాగించారు. తహశీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈవిషయాన్ని ఆర్డీవోకు వివరించామని, ఉన్నతాధికారుల నిర్ణయం మేరకు ముందుకు వెళతామన్నారు. తహశీల్దార్‌తో మాట్లాడిన వారిలో సర్పంచ్ నల్లి విజయకుమారిప్రసాద్, పి.రంగరాజు, ఎ.మాధవవర్మ, ఎ.మహేష్‌రాజు, కట్టా శ్రీనివాస్, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ

మామిడికుదురు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఆదుర్రు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీసర్వమంగళ పార్వతీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో పునః నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి-సుబ్బలక్ష్మి దంపతులు కర్తలుగా పాల్గొని ప్రతిష్ఠా కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు. ధ్వజస్తంభానికి అవసరమైన రూ.2.60లక్షలు విలువైన కర్రను మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సమకూర్చారు. ఈ కార్యక్రమాలన్నీ పూజ్యం జగన్నాథశర్మ ఆధ్వర్యంలో పూజ్యం విశ్వనాథశర్మ, వేంకటేశ్వరశర్మ, మానేపల్లి భాస్కరశర్మ, పూజ్యం వెంకటసుబ్రహ్మణ్యశర్మ పర్యవేక్షణలో నిర్వహించారు.

నేడు యానాంలో ఆర్‌సీఎస్ పర్యటన

యానాం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): పుదుచ్చేరి సహకార శాఖకు సంబంధించి రిజిస్టర్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీస్(ఆర్‌సీఎస్) యశ్వంతయ్య రెండు రోజుల పర్యటనకు గురువారం యానాం పర్యటనకు రానున్నారు. సహకార శాఖకు సంబంధించిన అంశాలపై సమీక్షించనున్నారు. ఈనెలాఖరున పుదుచ్చేరి ఆర్థికశాఖ కార్యదర్శి యానాం పర్యటనకు రానున్నారు.

రాష్ట్ర స్థాయి పద్యగాన పోటీలు.. 25లోగా పేర్లు నమోదు చేసుకోవాలి

అమలాపురంటౌన్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ఆరేళ్ల నుంచి 20ఏళ్లలోపు వయసు వారికి పద్యగాన పోటీలు రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్నట్టు సమన్వయకర్త డాక్టర్ ఎస్ఆర్ఎస్ కొల్లూరి తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనేవారు ఒక పద్యాన్ని రాగయుక్తంగా పాడిన వీడియోను, పేరు, వయసు, తరగతి, ఊరు, ఫోన్ నంబరుతో సహా డాక్టర్ కొల్లూరి, 9247272066కు వాట్సాప్ ద్వారా ఈనెల25వ తేదీలోగా పంపించి పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. 6నుంచి 10ఏళ్ల వారికి ప్రహ్లాద విభాగం, 11నుంచి 15ఏళ్ల వారికి మార్కండేయ విభాగం, 16నుంచి 20ఏళ్ల వరకు వివేకానంద విభాగంగా పోటీలు జరుగుతాయి. ప్రాథమిక పరిశీలనలో ఒక్కో విభాగం నుంచి 30మంది చొప్పున 90మందిని ఎంపిక చేసి వారి పేర్లను నవంబరు 30న ప్రకటిస్తామన్నారు. ప్రాథమిక స్థాయిలో అర్హత పొందిన 90మంది డిసెంబరు 9న గుంటూరులో నిర్వహించే కార్యక్రమంలో నేరుగా పాల్గొని ఒక్కొక్కరు మూడు పద్యాల చొప్పున గానం చేయాలని వీరికి ఐదు నిమిషాల చొప్పున సమయం కేటాయిస్తారన్నారు. విజేతలకు నగదు ప్రోత్సాహక బహుమతులు, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేస్తామని కొల్లూరి తెలిపారు.

బాధిత కుటుంబాలకు రూ.60వేలు సాయం

అమలాపురంరూరల్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): పశ్చిమ గోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం తాడిపర్రులో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ సందర్భంగా జరిగిన విద్యుత్ ప్రమాదంలో మారిశెట్టి మణికంఠ, బొల్లా వీర్రాజు, పామర్తి నాగేంద్ర, కాసగాని కృష్ణ మృతిచెందడంతో ఆయా కుటుంబ సభ్యులను కోనసీమ గౌడసంఘం అధ్యక్షుడు రాజులపూడి వెంకటేశ్వరరావు (భీముడు) ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు బుధవారం పరామర్శించారు. బాధిత కుటుంబాలకు రూ.15వేలు చొప్పున రూ.60వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. నాయకులు ముప్పిడి శ్రీను, రేలంగి దుర్గారావు, రాజులపూడి సత్యనారాయణ, కామన గంగాధరరావు, మట్ట మాధవ్‌గౌడ్, దాసరి సాయిబాబు, ఆర్.దుర్గారావు, దాసరి బాలయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

మామిడికుదురు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): 2023-24లో 5నుంచి 10వ తరగతి వరకు వార్షిక పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన 13మంది విద్యార్థులకు శరత్‌చంద్ర ఫౌండేషన్ సీఈవో కొమ్ముల రాణి రూ.24వేలు నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. 2024 పదో తరగతి పరీక్షల్లో 590మార్కులు సాధించిన గిడుగు శ్రీరామదుర్గను ప్రత్యేకంగా అభినందించారు. హెచ్ఎం కె.హరనాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా లక్ష బిల్వార్చన

అల్లవరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): అల్లవరం ఉమామల్లేశ్వరస్వామి ఆలయంలో బండిగుప్తాపు పాండురంగ ఆధ్వర్యంలో మంగళంపల్లి పాండురంగ విఠల్ బ్రహ్మత్వంలో లక్షబిల్వార్చన పూజలు ఘనంగా నిర్వహించారు. కొమరగిరిపట్నం రాజుపాలెంలో క్షీరాబ్ది ద్వాదశి సందర్భంగా రావి, వేపచెట్టు 25వ వార్షిక కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. 20,525 దీపాలు వెలిగించి దీపోత్సవం నిర్వహించారు. శివసంకీర్తన, ఏకాహ భజనలు ఏర్పాటు చేశారు. డి.రావులపాలెంలో కార్తీక వనసమారాధనలో భాగంగా ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జిన్నూరి సుబ్బారావు, తిక్కా వెంకటప్రసాద్, ఆకుల బ్రహ్మాణుడు, గోళ్ల బుజ్జి, ఆకుల పండు, చాట్ల చిన్ని, చేట్ల కాశీ స్వామి, తిక్కా వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లు సకాలంలో పూర్తిచేయాలి

ముమ్మిడివరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): నగర పంచాయతీ పరిధిలోని అన్ని రకాల పన్నుల వసూళ్లను నూరుశాతం పూర్తిచేసి లక్ష్యాన్ని సాధించాలని నగర పంచాయతీ కమిషనర్ టి.రవివర్మ సూచించారు. నగర పంచాయతీ కార్యాలయంలో బుధవారం అడ్మిన్ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రాపర్టీ ట్యాక్సు నీటి పన్ను, ఖాళీ స్థలాల పన్నులను మార్చి నెలలోపు పూర్తి చేయాలని సూచించారు. పన్నుల వసూళ్ల లక్ష్యాన్ని సాధించడంలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పన్నుల వసూళ్లలో ముమ్మిడివరం నగర పంచాయతీ జిల్లాలో ప్రథమ స్థాయిలో నిలపాలన్నారు. ఆధార్, జియో ట్యాగింగ్ సర్వే సకాలంలో పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఆర్ఐ భాస్కరరావు, సచివాలయ అడ్మిన్లు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సర్దుబాటు

నలుగురు గ్రేడ్-1 కార్యదర్శులకు అదనపు పంచాయతీలు

ఉప్పలగుప్తం, నవంబరు13(ఆంధ్రజ్యోతి): ఉన్నతాధికారుల ఆదేశాలతో మండలంలోని 17పంచాయతీల్లో 11పంచాయతీలను నలుగురు గ్రేడ్-1 కార్యదర్శులకు కేటాయించారు. భీమనపల్లి గ్రేడ్-1 కార్యదర్శి పెట్టా నాగేశ్వరరావుకు అదనంగా విలసవిల్లి, చినగాడవిల్లి, పెదగాడవిల్లి పంచాయతీల బాధ్యతలు అప్పగించారు. చల్లపల్లి కార్యదర్శి అడబాల శ్రీరామచంద్రమూర్తికి గొల్లవిల్లి, నంగవరం పంచాయతీల బాధ్యతలను కేటాయించారు. ఎస్.యానాం కార్యదర్శి పి.పూర్ణరామచంద్రరావుకు ఎన్.కొత్తపల్లి, గోపవరం, కూనవరం పంచాయతీలను అదనంగా అప్పగించారు. సన్నవిల్లికి ఆకేటి రాజబాబు, గ్రేడ్-5, వానపల్లిపాలెం, మునిపల్లి పంచాయతీలకు పోతుల వెంకటరమణ, గ్రేడ్-5, కిత్తనచెరువుకు ఎం.పోసుబాబు, గ్రేడ్-5, సరిపల్లికి బడుగు సుమ, గ్రేడ్-5 నియమితులయ్యారు. ఎంపీడీవో కార్యాలయం ఈసమాచారాన్ని ధ్రువీకరించింది. ఉప్పలగుప్తం కార్యదర్శిగా తిక్కిరెడ్డి రామకృష్ణ కొనసాగుతున్నారు.

అగ్నికుల క్షత్రియ సంక్షేమానికి బంగారు బాట వేద్దాం

ఉప్పలగుప్తం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అగ్నికుల క్షత్రియుల అభివృద్ధి, సంక్షేమానికి బంగారు బాట వేసుకుందామని ఏపీ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు అన్నారు. బుధవారం రాత్రి ఎస్.యానానికి చెందిన లంకే భీమరాజుతో కార్పొరేషన్ డైరెక్టర్ ఫోన్‌లో మాట్లాడారు. భీమరాజును అభినందించేందుకు ఆయన ఫోన్ చేశారు. మత్స్యకారుల సంక్షేమం కోసం కలిసికట్టుగా పనిచేద్దామని, తన సహకారం పూర్తిగా ఉంటుందని భీమరాజు చైర్మన్‌కు విన్నవించారు. అంతకు ముందు టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు అరిగెల నానాజీ , పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, పలచోళ్ల బుజ్జి తదితరులు భీమరాజును కలిసి అభినందించారు.

వాలీబాల్ పోటీల్లో జాతీయ జట్టుకు ఎంపిక



అయినవిల్లి,నవంబరు13(ఆంధ్రజ్యోతి): నేదునూరు జిల్లాపరిషత్ హైస్కూలు 8వ తరగతి విద్యార్థిని కంకిపాటి శ్రీదేవి విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్వహించిన స్కూలుగేమ్ ఫెడరేషన్ స్టేట్ లెవెల్ అండర్-14 వాలీబాల్ పోటీల్లో జాతీయ జట్టుకు ఎంపికైంది. హెచ్ఎం పీపీ స్వీవీ ప్రసాద్, సర్పంచ్ గుమ్మడి ప్రసాద్, జడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాస్, ఎంపీటీసీలు కళ్లేపల్లి సుబ్బరాజు, ఇండుగుల వెంకట్రామయ్య, ఎస్ఎంసీ చైర్మన్ పసుపులేటి వెంకటేశ్వరరావు, గ్రామస్తులు విద్యార్థిని అభినందించారు.

అభివృద్ధి పనులపై సమీక్ష



యానాం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): స్థానిక పరిపాలనాధికారి కార్యాలయంలో యానాంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై అధికారులు సమీక్ష నిర్వహించారు. సమీక్షకు ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేకప్రతినిధి మల్లాడి కృష్ణారావు హాజరయ్యారు. సీఎస్ఆర్ నిధులకు సంబంధించి 17అభివృద్ధి పనులపై చర్చించారు. త్వరలో వాటికి టెండర్లు పిలిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మున్సిపాల్టీ సీఎస్ఆర్ టెంటర్ పనులకు ప్రభుత్వ అనుమతులు తదితర అంశాలపై చర్చించారు. యానాం, ఆంధ్ర సరిహద్దులో ఉన్న పందులంక సొసైటీ భూమి విషయంలో కోర్టు నుంచి వచ్చిన అనుమతి తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ప్రజాపనులశాఖ, రెవెన్యూ, మున్సిపాల్టీ తదితరశాఖల అధికారులు పాల్గొన్నారు.

నాదస్వర డోలు పాఠశాలను సందర్శించిన జొన్నవిత్తుల

అంబాజీపేట, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ముక్కామలలో ఉన్న శ్రీకంచి కామకోటి నాదస్వర డోలుసన్నాయి పాఠశాలను బుధవారం ప్రముఖ గేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు, ప్రభుత్వ మాజీ ప్రధాని కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం సందర్శించారు. కళాకారుడు పుసుపులేటి నాగబాబు ఆధ్వర్యంలో గరగ నృత్యకళాకారులు, డోలుసన్నాయి విద్వాంసులతో వారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం జొన్నవిత్తుల మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కళను ప్రోత్సహించేందుకు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామిజీ డోలుసన్నాయి పాఠశాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో అయినవల్లి దేవస్థానం ఈవో ముదునూరి సత్యనారాయణరాజు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలి

పి.గన్నవరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలులో క్షేత్రస్థాయిలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి కల్యాణ్‌సూర్యకుమార్ గ్రామ వ్యవసాయ శాఖ సహాయకులకు సూచించారు. గంటిపెదపూడి, రాజులపాలెం గ్రామాల్లో కోతలు మొదలు పెట్టారని, ఈనెల 15నుంచి 20వతేదీలోపు ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలు పూర్తిస్థాయిలో ప్రారంభమవుతాయన్నారు. వాతావరణం మార్పులతో కోతలను రెండు రోజులు వాయిదా వేసుకోవాలన్నారు. సమావేశంలో ఏఈవో సూర్యజ, వీఏఏలు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నెహ్రూ చిత్రాలు



మామిడికుదురు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మగటపల్లి హైస్కూలుకు చెందిన విద్యార్థులు గీసిన నెహ్రూ చిత్రాలు ఆకట్టుకున్నాయి. నెహ్రూ జయంతిని పురస్కరించుకుని మగటపల్లి హైస్కూలు 8వ తరగతి విద్యార్థిని సరెళ్ల జెస్సీ, 7వ తరగతి విద్యార్థులు దేవ దివ్య, మట్టా సాయి ఈచిత్రాలను చూడముచ్చటగా గీశారు. విద్యార్థులను ఇన్‌చార్జి హెచ్ఎం నయినాల రఘురామయ్య, డ్రాయింగ్ టీచర్ గాలిదేవర రామకృష్ణ, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

జర్మనీలో ఉపాధి అవకాశాలకు దరఖాస్తులు ఆహ్వానం

ముమ్మిడివరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జర్మనీ భాష శిక్షణ, జర్మనీలో ఉపాధి అవకాశాలు కల్పించడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డి.హరిశేషు పేర్కొన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ పురాపర్సనల్ భాగస్వామ్యంతో జర్మనీలో పనిచేసేందుకు ఆసక్తి గల నర్సింగ్ విద్యార్థులకు జర్మనీ భాషలో శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిక్షణకు జీఎన్ఎం మూడేళ్లు లేదా బీఎస్సీ నర్సింగ్ రెండేళ్ల అనుభవం ఉన్నవారు, 35ఏళ్లలోపు వారు అర్హులన్నారు. ఆరు నెలలు గుంటూరు శిక్షణ కార్యక్రమం జరుగుతుందన్నారు. జర్మనీ భాష కోర్సులు ఏ-1, ఏ2, బీ1, బీ2 స్థాయిలో నేర్పిస్తామన్నారు. అభ్యర్థులు ఆత్మవిశ్వాసంతో జర్మనీలో పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రాథమిక పరీక్ష ద్వారా ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, ప్రాథమికంగా ఇంగ్లీషు, డిజిటల్ స్కిల్, జ్ఞానపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా విద్యార్థుల ఎంపిక జరుగుతుందన్నారు. వీసా కోసం రూ.75వేలు డిపాజిట్ చేయాలని, వీసా పొందిన తిరిగి రూ.75వేలు చెల్లిస్తామన్నారు. అభ్యర్థులు రెసిడెన్షియల్, డేస్‌కాలర్ విధానంలో శిక్షణ పొందవచ్చన్నారు. ఆహారం, ఇతర ఖర్చులు అభ్యర్థులే భరించాలన్నారు. రెజ్యూమ్, అవసరమైన సర్టిఫికెట్లను ఆన్‌లైన్‌లో అందజేయాలని, వివరాలకు9988853335ను సంప్రదించాలన్నారు.

ఇసుక మేటలు తొలగించుకోవడానికి అనుమతులకు పరిశీలన

పి.గన్నవరం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): లంకలగన్నవరానికి చెందిన ఓ రైతు తన పొలంలో గోదావరి వరదలకు ఇసుక మేటలు వేశాయని వాటిని తొలగించుకుని వ్యవసాయానికి అనువుగా చేసుకుంటానని మైన్స్ అధికా రులకు దరఖాస్తు చేసుకున్నాడు. ఇటీవల తహశీల్దార్ పి.శ్రీపల్లవి ఇసుక మేటలు పరిశీలించగా బుధవారం హెడ్‌వర్క్స్ జేఈ మూర్తి, మైన్స్ ఆర్ఐ సుజాత, సర్వేయర్ శ్రీధర్, వ్యవసాయ శాఖ ఏఈవో సూర్యజ, ఆర్ఐ వర్మ, వీఆర్వో పి.నరసింహారావు ఎంతమేర ఇసుక నిల్వలు ఉన్నాయి, సమీప పంట పొలాల పరిస్థితి, నివాస గృహాలు తదితర అంశాలను పరిశీలించారు. నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామని చెప్పారు.

ఎన్‌పీసీఐ బ్యాంకు ఖాతాలు లింక్ చేయండి

అల్లవరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో బ్యాంకు ఖాతాలు లేని వారిని గుర్తించి అందరికి బ్యాంకు ఖాతాలు తెరిపించడంతో పాటు అదనంగా ఎన్‌పీసీఐ ఖాతాలు తెరిపించాలని ఎంపీడీవో బీఎస్ఎస్ కృష్ణమోహన్ అన్నారు. మండల పరిషత్ వద్ద పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్, వెల్ఫేర్, ఉపాధి క్షేత్ర సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఎస్.రాజమోహన్, చిక్కం శ్రీనివాస్, పలువురు పంచాయతీ కార్యదర్శులుపాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

అయినవిల్లి, నవంబరు13(ఆంధ్రజ్యోతి): స్వచ్ఛంద సేవకుడు అందే గణపతి (గనీబాయ్) ఆధ్వర్యంలో వెలువలపల్లిలో ఉచిత వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. వృద్ధులు, మహిళలకు పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పలు విభాగాలకు చెందిన వైద్య నిపుణులు వైద్య సేవలందించారు.

పొలం పిలుస్తోంది

అంతర్వేది, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మోరి, మోరిపోడు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. స్థానిక రైతులకు ప్రభుత్వ సబ్సిడీ పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం దాళ్వా సాగు చేసుకునే రైతులకు వరి విత్తనాలను సబ్సిడీపై అందించినట్టు వ్యవసాయాధికారి పీవీ నరసింహారావు తెలిపారు.

చిన్నారుల సంఖ్య పెంచండి

కపిలేశ్వరపురం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): భవిత కేంద్రంలో మంచి కార్యక్రమాలను నిర్వహిస్తూ చిన్నారుల సంఖ్య పెరిగేలా చూడాలని సమగ్రశిక్ష జిల్లా సమన్వయ కర్త కేవీవీ సత్యనారాయణ అన్నారు. బుధవారం స్థానిక దేవీసెంటర్ వద్ద నున్న భవిత కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.



రికార్డులు పరిశీలిస్తున్న దృశ్యం

మెరుగైన వైద్య సేవలు అందించాలి



వైద్యాధికారులను సన్మానిస్తున్న మండల పీఎంపీల అసోసియేషన్

కపిలేశ్వరపురం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేయాలని కపిలేశ్వరపురం సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డా. రాజ్‌కుమార్ అన్నారు. బుధవారం పడమరఖండ్రిక త్రయంబకేశ్వర స్వామి క్షేత్రం వద్ద రాజు న్యూరో మల్టీసూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన, వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. ది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుమళ్ళ రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డా. బలభద్రపు వెంకట్రాజు వ్యాధులపై అవగాహన కల్పించారు. అలాగే డాక్టర్ బలభద్రపు రఘువీర్ జీర్ణకోస వ్యాధులపై, డాక్టర్ ఎన్.వినోద్‌కుమార్ గుండెకు సంబంధించిన వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోన సత్యనారాయణ, సూరంపూడి వీరభద్రరావు, ట్రెజరర్ మట్టా వీరబాబు, మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వాములు కలశలతో ఊరేగింపు

ఆత్రేయపురం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ర్యాలిలో అయ్యప్పభక్తులు శరణుఘోషతో మార్మోగింది. మండల దీక్ష చేపట్టిన స్వాములు కలశ, పడి పూజలతో సందడి చేస్తున్నారు. బుధవారం ర్యాలి మెర్లవీధికి చెందిన అయ్యప్పస్వాములు 18 కళశాలతో పడిపూజ మహోత్సవం వాడపల్లి శేషాచార్యులు, రఘుకుమార్, సత్యఫణికుమార్ ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి కలశ, పడిపూజ నిర్వహించారు. సుంకర మురళీకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో భజనా కార్యక్రమం నిర్వహించారు. కలశాలతో ఊరేగింపుగా నదీకి వెళ్లారు. అయ్యప్ప శరణుఘోషతో పురవీధుల్లో మెర్లవీధిలోని పడి పూజ వద్దకు చేరుకుని 18 కలశలకు పూజ, పడి పూజ ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి పడి స్వీకరించారు.





ర్యాలిలో అయ్యప్పస్వాములు కళశలతో ఊరేగింపు, కె.గంగవరం: అయ్యప్ప పూజ చేస్తున్న స్వాములు

అయ్యప్ప పడి పూజ

కె.గంగవరం, నవంబరు 13: యండగండిలో బుధవారం రాత్రి అయ్యప్పస్వాములు పడి పూజ భక్తిశ్రద్ధలతో చేశారు. అయ్యప్ప మాల ధరిచిన గంటి గణపతి ఇంటి వద్ద ప్రత్యేకంగా అరటి డొప్పలతో అయ్యప్పస్వామి ఆలయాన్ని నిర్మించారు. అయ్యప్ప, గణపతి చిత్రపటాలు ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో తరలివచ్చిన అయ్యప్ప స్వాములు పడి పూజ చేశారు.

ముగ్గురు బెల్ట్‌షాపుల నిర్వాహకుల అరెస్టు



స్వాధీనం చేసుకున్న మద్యం బాటిల్స్‌తో అధికారులు

ఆలమూరు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న ముగ్గుర్ని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 33బాటిల్స్ స్వాధీనం చేసుకున్నట్టు ఆలమూరు ఎక్సైజ్ సీఐ ఐ.డి.నాగేశ్వరరావు తెలిపారు. ఈఎస్ టాస్క్‌ఫోర్సు ఏఈఎస్ అమరబాబు ఆధ్వర్యంలో చెముడలంకలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న ఎస్.వెంకటేశ్వరరావును అరెస్టు చేసి 18మద్యం బాటిల్స్, బడుగువానిలంకలో బెల్ట్‌షాపు నిర్వహిస్తున్న బి.పెంటయ్యను అరెస్టుచేసి 8బాటిల్స్, ఆలమూరు ఎక్సైజ్ సిబ్బంది ఆధ్వర్యంలో కొత్తూరుసెంటర్లో బెల్ట్‌షాపు నిర్వహిస్తున్న వై.వీరభద్రరావును అరెస్టుచేసి 7మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. మండపేట మండలం చినద్వారపూడిలో నాటుసారా కేంద్రంపై దాడులు నిర్వహించి 400లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి నిర్వాహకుడు కె.శ్రీనివాస్‌పై కేసు నమోదు చేశారు.

స్వాతంత్ర్య సమరయోధురాలు నర్సాయమ్మ మృతి

కొత్తపేట, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర సమరయోధురాలు రామ్‌పిల్ల నర్సాయమ్మ(95) బుధవారం మృతి చెందారు. ఆమె ప్రస్తుతం విజయవాడ వాసిగా ఉన్నప్పటికి ఆమె పూర్వీకులు అంతా పలివెల వాసులుగా ఉన్నారని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి తెలిపారు. దేశానికి ఆమె చేసిన సేవలకు రాష్ట్రపతి నుంచి పలు అవార్డులు అందుకున్నారన్నారు. కార్యక్రమంలో పలివెల మాజీ సర్పంచ్ చవల జగన్నాథం తదితరులు సంతాపం తెలిపారు.

పర్యాటక భవనాన్ని ఆకర్షణీయంగా తయారు చేస్తాం

కె.గంగవరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): కోటిపల్లి టూరిజం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన పర్యాటక భవనాన్ని యాత్రికులు ఆకర్షించే విధంగా చర్యలు అభివృద్ధి చేస్తామని మాన్సాస్ ట్రస్టు డీసీ కె.ఎన్.డి.ప్రసాద్ చెప్పారు. బుధవారం ఆయన భవనాన్ని పరిశీలించారు. గతంలో కేంద్ర మంత్రి హోదాలో చిరంజీవి కేటాయించిన నిధులతో ఈ భవనాన్ని నిర్మించారు. తరువాత తగి నంత అభివృద్ధి చెందకపోవడంతో నిరుప యోగంగా ఉంది. కార్మిక శాఖ మంత్రి ఆదేశాలతో మాన్సాస్ ట్రస్టు డీసీ ప్రసాద్ కూటమి నాయకులతో కలిసి భవనాన్ని పరిశీలించారు.

జయబాబుకు పదవిపై హర్షం

కపిలేశ్వరపురం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్రశెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్‌గా మాచరానికి చెందిన గుడాల జయబాబుకు పదవి లభించడం పట్ల మండపేట నియోజకవర్గ శెట్టిబలిజ కల్యాణ మండపం చైర్మన్, తాతపూడి గ్రామ మాజీ ఎంపీటీసీ కొప్పిశెట్టి శ్రీనివాసరావు బుధవారం హర్షం వ్యక్తం చేసారు. ఈసందర్భంగా ఈపదవి లభించడంపై ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావుకు, నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మందపల్లి ఇసుక రీచ్‌లో తవ్వకాలు



మందపల్లి ఇసుకరీచ్‌లో ట్రాక్టర్లలో తవ్వకాలు నిర్వహిస్తున్న దృశ్యం

కొత్తపేట, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మందపల్లి(ఆలమూరు-2) ఇసుక రీచ్‌లో బుధవారం ఇసుక తవ్వకాలు ప్రారంభయయ్యాయి. సమీప గ్రామాల ఇళ్ల నిర్మాణదారులు అవసరాల కోసం ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించుకుంటున్నారు. వీరి నుంచి జట్టుకూలి, బాట చార్జీల కింద ట్రాక్టరుకు రూ.500వసూళ్లు చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణలో రెవెన్యూ అధికారులు జారీ చేసిన అనుమతులు పత్రాలను పరిశీలించిన అనంతరం ఇసుకను జట్టు కూలీలతో లోడు చేయిస్తున్నట్లు వారు తెలిపారు. దీనిపై కొత్తపేట ఆర్డీవో శ్రీకర్‌ను వివరణ కోరగా స్థానిక అవసరాల కోసమే అనుమతి ఇచ్చామని, కమర్షియల్‌గా ఇసుక పంపిణీ జరగదని, లబ్ధిదారుల ముసుగులో ఎవ్వరైనా తప్పుదోవ పట్టిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

ఆధార్ కేంద్రం పరిశీలన

కె.గంగవరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): కె.గంవరంలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని ఎంపీడీవో ఎన్.శ్రీనివాస్, ఎంఈవో ఏ.నాగరాజు బుధవారం పరిశీలించారు. మండలంలోని 1529మంది విద్యార్థులకు అపార్ ఐడీ ఇవ్వాల్సి ఉంది. విద్యార్థుల ఆధార్‌లో మార్పులు చేయాల్సిన అవసరం ఉండటంతో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో శ్రీనివాస్ చెప్పారు. విద్యార్థుల ఆధార్‌లో చేయాల్సిన మార్పులను త్వరితగతిన చేయాలని నిర్వాహకులను ఆదేశించారు.

ఎకరాకు 35 బస్తాల దిగుబడి

ద్రాక్షారామ, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): వెల్లలో బుధవారం నిర్వహించిన పంట కోత ప్రయోగంలో ఎకరాలకు 35బస్తాలు దిగుబడి వచ్చినట్లు మండల వ్యవసాయాధికారి సత్యప్రసాద్ తెలిపారు. గ్రామానికి చెందిన రైతు ఈతా బంగారయ్య పొలంలో 25మీటర్ల విస్తీర్ణంలో పరిధిలో పంటకోత ప్రయోగం నిర్వహించారు. 15.220కిలోల దిగుబడి వచ్చినట్లు ప్రసాద్ వివరించారు. వ్యవసాయసహాయకులు సత్యనారాయణరైతులుపాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన



రాయవరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ అండర్-17,19 విభాగాల్లో ప్రతిభ కనబర్చిన వెదురుపాక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులను బుధవారం పలువురు అభినందించారు. అండర్-19 విభాగంలో కాళ్ల రామ్‌చరణ్, కుందేటి రాజు, బాలికల విభాగంలో గోకాడ గౌరి, పబ్బన తనుశ్రీ, అండర్-17 బాలుర విభాగంలో కడియాల శివార్జున్, అండర్-14లో సందుల హరిణి సత్తా చాటారన్నారు. అండర్-17 బాలికల విభాగంలో కడియాల తేజస్విని ఇటీవల విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయిబాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో ద్వితీయస్థానం సాధించినట్లు పీఈటీ కృష్ణప్రసాద్ తెలిపారు. విద్యార్థులను సర్పంచ్ మల్లిడి పెద్దబ్బాయి, హెచ్‌ఎం పి.రాంబాబు, ఏఎంసీ చైర్మన్ బి.దుర్గా భవాని అభినందించారు.

అంతర్జాతీయ ఎన్‌సీసీ శిబిరానికి కీర్తన ఎంపిక



మండపేట, నవంబరు 13(ఆంధ్రజ్యోతి) ద్వారపూడి మహాత్మాగాంధీ జిల్లాపరిషత్ బాలి కల హైస్కూల్‌లో పదో తరతగతి చదువుతున్న విద్యార్థిని ఎం.కీర్తన మధ్యప్రదేశ్‌లో ఈనెలలో జరిగే అంతర్జాతీయ ఎన్‌సీసీ శిబిరానికి ఎంపి కైంది. కోనసీమ, తూర్పు గోదావరి జిల్లాల నుంచి ఇద్దరు మాత్రమే ఎంపికయ్యారు. వీరిలో ద్వార పూడికి చెందిన కీర్తన ఎంపిక కావటం విశేషం. బుధవారం పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కంకటాల మురళీకృష్ణ, హెచ్‌ఎం విజయజ్యోతి, పీఈటీ భ్రమరాంబిక, ఆచార్యులు, సహచర విద్యార్థులు కీర్తనను అభినందించారు.



కీర్తనను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఆయిల్‌ఫామ్ సాగు లాభదాయకం



ఆత్రేయపురం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఆయిల్‌ఫామ్ సాగు రైతులకు ఎంతో లాభదాయకమని, తద్వారా ఈపంటను ఉద్యాన శాఖ ప్రోత్సహిస్తుందని మండల ఉద్యానవన శాఖాధికారి కోటేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం ర్యాలిలో ఆయిల్‌ఫామ్ సాగుపై ఉద్యానశాఖ సర్వేసాయి ఆయిల్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ అందించారు. ప్రభుత్వం ఫామ్ ఆయిల్ మొక్కలు ఉచితంగా, ఎరువులు రాయితీపై అందిస్తుందన్నారు. అంతర పంటల సాగుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆర్డీవో అఖిలను కలిసిన ఉద్యోగ సంఘాలు



ఆర్డీవోకు మొక్కను అందిస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

రామచంద్రపురం(ద్రాక్షారామ), నవంబరు 13(ఆంధ్రజ్యోతి): రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిలను బుధవారం పలు ఉద్యోగ సంఘాల నాయకులు కలిశారు. పారామెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాధవరపు వెంకటేశ్వర్లు, వీఆర్వోల అసోసియేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గౌరవ అధ్యక్షుడు మద్దాల బాపూజీ, అసోసియేషన్ మండల అధ్యక్షుడు పంపన విష్ణుమూర్తి, ఏపీఎన్‌జీవో అధ్యక్షుడు చిక్కాల సూర్యారావు, కార్యదర్శి కారుపర్తి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నైనాల శ్రీనివాసరావు, విశ్రాంత డీపీఎంవో డి.కృష్ణారావు, వివిధ శాఖల ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిశారు. పూల మొక్కను అందచేసి అభినందనలు తెలిపారు.

రెవెన్యూ సదస్సులతో భూసమస్యలు పరిష్కారం



మాట్లాడుతున్న ఎంపీపీ నాగమణి సుబ్బారావు

కె.గంగవరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సదస్సుల ద్వారా భూసర్వేలో ఉత్పన్నమైన సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంపీపీ పంపన నాగమణిసుబ్బారావు అన్నారు. బుధవారం దంగేరు, మసకపల్లి గ్రామాల్లో జరిగిన రెవెన్యూ సదస్సుల్లో ఆమె మాట్లాడారు. సర్వేయర్ పావని మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు చేసుకోవా లన్నారు. రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్ఐ వెంకట్రావు, దంగేరు సర్పంచ్ కొప్పిశెట్టి వెంకటరమణ, ఎంపీటీసీ కొప్పిశెట్టి లక్ష్మణ్, మాజీ సర్పంచ్ రావిపాటి వెంకట గణేష్ చౌదరి, బ్రహ్మపురి మాజీ సర్పంచ్ సాగి వీరభద్రరాజు పాల్గొన్నారు.



వెదురుపాక విజయదుర్గాపీఠంలో క్షీరాబ్ది పూజలు చేస్తున్న మహిళలు

భక్తిశ్రద్ధలతో క్షీరాబ్ది ద్వాదశి పూజలు

రాయవరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెదురుపాక విజయదుర్గాపీఠంలో బుధవారం రాత్రి క్షీరాబ్ది ద్వాదశి పూజలు జరిపారు. గాడ్ కుమార్తెలు జి.సత్య వెంకటకామేశ్వరి, రమ, సత్యకనకదుర్గ ఆధ్వర్యంలో తులసి, ఉసిరి చెట్టు వద్ద తులసీదాత్రి సమేత లక్ష్మీనారాయణస్వామి, గౌరిశంకర ప్రతిమలకు పూజలు చేశారు. పురోహితులు శివ ఆధ్వర్యంలో వినాయకపూజ, గౌరి, లక్ష్మీ, తులసి అష్టోత్తరాలతో కుంకుమ పూజలు చేసి నక్షత్ర హారతులు, నీరాజన మంత్ర పుష్పాలు, మహానివేదన జరిపారు. వెదురుపాక శ్రీదేవి భూదేవి సమేత జనార్దనస్వామి ఆలయంలో అంగర సూర్యనారాయణాచార్యులు, జనార్దన్ ఆధ్వర్యంలో పూజలు చేశా రు. పీఠంలో జరిగిన కార్యక్రమంలో బలిజేపల్లి రమా, వి.సూర్య రాజ్యలక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.

రావులపాలెం: మండలంలో క్షీరాబ్ది ద్వాదశి వేడుకలను భక్తులు ఘనంగా జరిపారు. మండలంలోని పలు ఆలయాలు, ఇళ్ళ వద్ద క్షీరాబ్దిని పురస్కరించుకుని తులసీ మొక్క వద్ద పూజలు జరిపారు. మహిళలు కార్తీక దీపాలు వెలిగించి అటుకులు, బెల్లం నైవేద్యంగా సమర్పించారు.



వెదురుపాక విజయదుర్గా అమ్మవారు

రేపు విజయదుర్గా పీఠంలో కార్తీక దీపోత్సవం

రాయవరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): రాయవరం మండలం వెదురుపాక విజయదుర్గా పీఠంలో 15న కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని కార్తీక దీపోత్సవం జరుపుతున్నట్లు పీఠం అడ్మినిస్ట్రేటర్ వీవీ బాపిరాజు, వీఆర్వో బాబి తెలిపారు. బుధవారం పీఠంలో వారు మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం 5 గంటలకు జరిగే కార్తీక దీపోత్సవాన్ని పురస్కరించుకుని ఒక్కొక్క మహిళతో వెయ్యి దీపాలు వెలిగిస్తామన్నారు. అనంతరం మహిళలతో సామూహిక మహాలక్ష్మి అర్చన జరిపి భక్తులకు లక్ష్మీ అమ్మవారి ఫొటో, ప్రసాదం అందిస్తామన్నారు. టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు వారితో సామూహిక భక్తిగీతాలాపన జరుగుతుందన్నారు. కార్తీక దీపోత్సవంలో పాల్గొనే భక్తులు టోకెన్ తీసుకోవాలన్నారు. ఈ పూజల్లో పాల్గొనే భక్తులకు ప్రవేశం ఉచితమని వివరాలకు విజయదుర్గా పీఠాన్ని సంప్రదించాలన్నారు. సమావేశంలో విజయదుర్గా పీఠం ప్రతినిధులు గాదే భాస్కరనారాయణ, సత్య వెంకట కామేశ్వరి, బలిజేపల్లి రమ, పెద్దపాటి సత్య కనకదుర్గ పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపిక

రామచంద్రపురం(ద్రాక్షారామ), నవంబరు 13(ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు మోడరన్ జూనియర్ కళాశాల విద్యార్థి షేక్ హసన్ ఎంపికయ్యాడు. శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో మూడవస్థానంలో నిలిచిన తూర్పుగోదావరి జట్టులో హసన్ ఒక క్రీడాకారుడని మోడరన్ విద్యా సంస్థల అధినేత లయన్ జీవీ రావు తెలిపారు. ఈనెల 19 నుంచి జరిగే పోటీల్లో తూర్పుగోదావరి జట్టులో హసన్ పాల్గొంటాడన్నారు. జాతీయ జట్టులో స్థానం పొందిన విద్యార్థిని మోడరన్ అధినేత లయన్ జీవీ రావు, ప్రిన్సిపాల్ సీహెచ్ రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, అడకమిక్ అడ్వైజర్ సీహెచ్ శ్రీనివాసరావు అభినందించారు.



వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో అష్టోత్తర పూజలు చేస్తున్న భక్తులు

వెంకన్న ఆదాయం రూ.2.31 లక్షలు

ఆత్రేయపురం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా నోము ఆచరిస్తున్న భక్తులు స్వామివారికి అష్టోత్తర పూజలు, నిత్య కల్యాణాలు జరిపి స్వామివారి అన్న ప్రసాదం స్వీకరించారు. వివిధ సేవల ద్వారా ఒకరోజు ఆదాయం రూ.2,31,232 లభించినట్టు ఉప కమీషనరు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.

ఉచిత సేవలతో పేదలకు మెరుగైన వైద్యం



బడుగువానిలంకలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభిస్తున్న దృశ్యం

ఆలమూరు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): వైద్యులు సేవా దృక్పథంతో పేదలకు మెరుగైన వైద్యం అందించాలని ఆలమూరు జూనియర్ సివిల్ కోర్టు ఏజీపీ బూసి విద్యాప్రసన్న అన్నారు. బుధవారం ఆలమూరు మండలం బడుగువానిలంకలో ఉమెన్ డెవలప్‌మెంట్ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ట్రస్టు చైర్మన్, ఏజీపీ విద్యాప్రసన్న శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో డెల్టా, గౌతమి నేత్రాలయం, రమా డెంటల్, మోహన్ డయాబెటీస్ వైద్యులు దుర్గాప్రసాద్, వపన్‌కుమార్, కె.వర్ధన, నరసింహమూర్తి, శృతి తదితరులు ఉచిత పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీజీఎం శివప్రసాద్, దొరబాబుతో పాటు నాయకులు ఈదల రమేష్‌చౌదరి, డి.రాంబాబు, పాలూరి గోవిందరావు, తమ్మన భాస్కరరావు, పడాల అమ్మి రాజు, మేపుగంటి పెద్ద, బడుగు విజయభాస్కరరావు, తోట వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా ఏకాదశ రుద్రాభిషేకం

కపిలేశ్వరపురం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని వల్లూరులోనున్న పార్వతి అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో బుధవారం స్వామివారి ఏకాదశ రుద్రాభిషేకం కనుల పండువగా జరిగింది. కార్తీకమాసాన్ని పురస్కరించుకుని శ్రీకంఠం మల్లేశ్వరశర్మ అర్చకత్వంలో పలువురు పండితులు గణపతిపూజ, పుణ్యాహవచనం, పంచగవ్యప్రాసన, త్రిశూలపూజ, మహాన్యాస మంత్రపఠనం, స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం, బిల్వపత్ర పూజలను వేదమంత్రోచ్చారణల మధ్య జరిపారు. మధ్యాహ్నం అన్నసమారాధన జరిపారు. సాయంత్రం అమ్మవారికి కుంకుమపూజ, నందీశ్వరునికి అభిషేకం, అనంతరం మహాగురుస్థాన్ వారిచే 23 రకాల హారతులను నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్థులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల భక్తులు, మహిళలు పాల్గొన్నారు.



వల్లూరులో స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం చేస్తున్న పండితులు



చొప్పెల్లలో సీసీ నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో రాజు

రోడ్డు నిర్మాణాల పరిశీలన

ఆలమూరు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్లను బుధవారం ఆలమూరు ఎంపీడీవో ఏ.రాజు పరిశీలించారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన సీసీ రోడ్లు, డ్రైన్లు పనుల పరిశీలనలో భాగంగా చొప్పెల్ల తదితర గ్రామాల్లో జరుగుతున్న పనులను పరిశీలించి నాణ్యతతో జరగాలని ఎంపీడీవో రాజు సూచించారు. వీటి నిర్మాణాలను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆయన కోరారు.

అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం



అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న సిబ్బంది

రామచంద్రపురం(ద్రాక్షారామ), నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఆర్డీస్ ఎదురుగా ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి 104 ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. పీహెచ్‌సీల ద్వారా 104 వ్యవస్థను ప్రభుత్వం నిర్వహించాలని తదితర పలు డిమాండ్లను అంబేడ్కర్ విగ్రహం వద్ద ఉంచారు. కార్యక్రమంలో కోనసీమ జిల్లా 104 ఉద్యోగుల అధ్యక్షుడు పలివెల చంద్రశేఖర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాదిగల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయండి



ఆత్మీయ సమావేశం పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

రాయవరం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరంలో ఈనెల 21న జరిగే మాదిగల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు దూళి జయరాజ్, డొకుబుర్ర రాజబాబు పిలుపునిచ్చారు. బుధవారం రాయవరంలో ఆత్మీయ సమ్మేళనం కరపత్రం విడుదల చేశారు. వారు మాట్లాడుతూ తొలిసారిగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పర్యటనకు వస్తున్న మందకృష్ణ మాదిగ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రమళ్ల రామకృష్ణ, చుక్కా శేషు, దార్ల సుధీర్‌కుమార్, చంద్రమల్ల సంజీవ్ కుమార్, లంక శ్రీను, దొండపాటి లక్ష్మణరావు, నేదూనూరి రాజేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు, యువ చైతన్యయూత్ సభ్యులు, గ్రామ కమిటీ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి

కొత్తపేట, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ అధ్యాపక సమస్యలపై ప్రత్యక్ష పోరాటాలలో అనుభవం ఉందని విద్యారంగ సమస్యలపై సామాన్యుల గొంతును శాసన మండలిలో వినిపిస్తానని పీడీఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి బొర్రా గోపిమూర్తి తెలిపారు. బుధవారం మండలంలోని ప్రభుత్వ ఉన్నత, జూనియర్ డిగ్రీ కళాశాలల్లో ఉపాధ్యాయలను ఓట్లు అభ్యర్థించారు. డిసెంబరు 5న జరగనున్న ఎన్నికలలో ప్రథమ ప్రాధన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు వై.మురళీ, టి.విజయకృష్ణ, కేపీసీ హెచ్ సూర్యారావు, టి.భాస్కరశాస్త్రి, కె.శివరామకృష్ణ, పి.పల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.